జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 16, ఫిబ్రవరి 2025 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




## ప్రజాసేవకే ఎన్టీఆర్ ట్రస్ట్ అంకితం

- తలసేమియా బాధితులకు అండగా నిలిచేందుకే యూఫోరియా మ్యూజికల్ నైట్
- ప్రజల స్పందన చూశాక మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలనే ధైర్యం, ప్రోత్సాహం వచ్చాయి
- రక్తదానం ప్రాణదానంతో సమానం
- ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

**విజయవాడ:** ప్రజాసేవకే ఎన్టీఆర్ ట్రస్ట్ అంకితం. తలసేమియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి, ఆ వ్యాధితో బాధపడే బిడ్డలను ఆదుకోవాలనే లక్ష్యంతోనే యూఫోరియా మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. తలసేమియా బాధితుల సహాయార్థం ఏర్పాటు చేసిన మ్యూజికల్ నైట్ కు మంచి మనసులు ఇంతలా స్పందించడం గొప్ప విజయం. సమాజంలో మంచి మిగిలే ఉంది.. మంచి పనికి ప్రజల మద్దతు ఉంటుంది అనడానికి ఇక్కడికి వచ్చిన మీరే నిదర్శనమని నారా భువనేశ్వరి అన్నారు.




### తలసేమియా బాధితులకు అండగా

ఒక ఛారిటీ కార్యక్రమానికి ఇంతమంది వస్తారని ఊహించలేదు. కార్యక్రమానికి అనుకున్న దానికంటే మంచి స్పందన వచ్చింది. మీ స్పందన చూశాక ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు చేయాలనే ధైర్యం, ప్రోత్సాహం వచ్చాయి. ప్రపంచంలో అతి

మిగతా.. 2లో



# అడుగు ముందుకు పడని అసెంబ్లీ కమిటీలు

- ఎనిమిదినెలలయినా ఏర్పడని అసెంబ్లీ కమిటీలు
- మండలిలో వైసీపీ బలమే దానికి కారణమా?
- మండలికి ప్రాతినిధ్యం ఉంటే వైసీపీకీ ఇవ్వాల్సిందేనా?
- మండలి చైర్మన్ కంటే అసెంబ్లీ స్పీకరే సుప్రీమ్ కదా?
- మధ్యే మార్గంగా అసెంబ్లీ వరకూ కమిటీలు ప్రకటించే అవకాశం
- అయినా దానిపై దృష్టి సారించని స్పీకర్, డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్
- పార్టీ ఆఫీసు, మంత్రి కేశవ్ చూసుకుంటారని ఇప్పటివరకూ జాప్యం
- గతంలో యనమల, కోడెల రూపొందించిన కమిటీలే ఆమోదం
- ఆ చొరవ నేడు ఏదంటున్న ఎమ్మెల్యేలు
- లోకేష్‌కు చెప్పి చేద్దామంటున్న చీఫ్ విప్ ఆంజనేయులు
- ఇవి కూడా లోకేష్‌కు చెప్పి ఆయన సమయం తినేయాలా అంటున్న ఎమ్మెల్యేలు
- అసెంబ్లీ పనులు కూడా బాబు-లోకేష్ చూడాలా అంటున్న సీనియర్లు
- స్పీకర్, డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్‌ల మధ్య సమన్వయ లోపమే ఆలస్యానికి కారణమా?
- సెక్రటరీ జనరల్ చొరవ తీసుకోరా?
- సత్యనారాయణ, నర్సింహాచార్యుల పాటి చొరవ ఏదంటున్న సీనియర్లు
- బాబుతో నేరుగా మాట్లాడే చొరవ ఏదంటున్న ఎమ్మెల్యేలు

మహానాడు ఫోకస్

(మార్తి సుబ్రహ్మణ్యం)

శాసనసభ-శాసనమండలికి కమిటీలు ప్రాణం. వివిధ అంశాలపై అధ్యయనం చేసి, వాటిని సభకు సమర్పించే కమిటీలది కీలకపాత్ర. వీటి కాలపరిమితి రెండేళ్లు. అసెంబ్లీ నుంచి ఎక్కువ కమిటీలు ఉండగా, కౌన్సిల్ సభ్యులకు జాయింట్ కమిటీలో ఆ నిష్పత్తిలో స్థానం దక్కుతుంటుంది. అంటే ఒక కమిటీలో 10 మంది సభ్యులుంటే.. అందులో ఏడుగురు శాసనసభ నుంచి, ముగ్గురు మండలి నుంచి కమిటీలకు ఎన్నికవుతుంటారు. ఏపీలో అసెంబ్లీ ఏర్పడి ఎనిమిది నెలలు దాటుతోంది. ఈనెలలో కీలకమైన బడ్జెట్ సమావేశాలు కూడా ప్రారంభం కానున్నాయి. కానీ ఇప్పటివరకూ అసెంబ్లీ కమిటీలు వేయని వైనంపై ఎమ్మెల్యేలు, సీనియర్ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

నిజానికి ఇవి స్పీకర్-డిప్యూటీ స్పీకర్-డిప్యూటీ స్పీకర్-శాసనసభా వ్యవహారాల మంత్రి-చీఫ్ విప్ స్థాయిలో జరిగే ప్రక్రియ. గతంలో యనమల రామకృష్ణుడు-కోడెల శివప్రసాదరావు స్పీకర్లుగా ఉన్నప్పుడు వారే కమిటీ చైర్మన్లు-సభ్యులను నియమించేవారు. ఆ ఎంపిక ప్రక్రియలో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి, చీఫ్ విప్, టీడీఎల్పీ ఆఫీసు ఇన్చార్జి సురేష్, అసెంబ్లీ కార్యదర్శి భాగస్వాములయ్యేవారు. తర్వాత ఆ జాబితాను సీఎం చంద్రబాబు నాయుడు ఆమోదముద్ర వేయించేవారు.

ఆ సందర్భంగా గతంలో ఎవరికైనా పదవులు రాకుండా అన్యాయం జరిగి ఉంటే, వారిని కమిటీ చైర్మన్లుగా నియమించాలని చంద్రబాబు సూచించేవారు. దానితో కమిటీలు ఖరారయ్యేవి. సూటిగా చెప్పాలంటే ఈ మొత్తం వ్యవహారంలో.. ఎవరు స్పీకర్‌గా ఉంటే వారు, టీడీఎల్పీ ఆఫీసు ఇన్చార్జి, అసెంబ్లీ కార్యదర్శి ఎవరుంటే వారు మాత్రమే కీలకపాత్ర పోషించేవారు. వీరిలో టీడీఎల్పీ ఆఫీసు ఇన్చార్జికి పార్టీ శాసనసభ్యులు, వారి గతానుభవం, సామాజిక నేపథ్యంపై పూర్తి అవగాహన ఉన్నందున.. స్పీకర్లు ఎవరున్నా ఆయనతోనే ఎంపిక ప్రక్రియ నిర్వహించేవారు. ఇది ఉమ్మడి రాష్ట్రం నుంచి వస్తున్న సాంప్రదాయమే.

కాకపోతే అప్పట్లో అమర్‌నాథ్ టీడీఎల్పీ ఆఫీసు ఇన్చార్జిగా ఉండేవారు. అసెంబ్లీ వ్యవహారాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న అమర్‌నాథ్ సేవలను స్పీకర్లు బాగా వినియోగించుకున్నారు. ఆ తర్వాత ఆయన స్థానంలో సురేష్ వచ్చారు. ఈ మార్పు తప్ప కమిటీల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి మార్పు ఉండేది కాదు.

### అవన్నీ దాదాపు స్పీకర్లే పూర్తి చేసేవారు.


ఈ ప్రక్రియలో సీఎం చంద్రబాబును ఎప్పుడూ భాగస్వాములను చేసిన సందర్భం లేదు. ఎందుకంటే చంద్రబాబు పార్టీ అధ్యక్షుడు-సీఎంగా బిజీగా ఉంటారు కాబట్టి. అందువల్ల తామే ఎంపిక చేసి, వాటిని బాబు పరిశీలనకు పంపితే, ఆయన కొద్దిపాటి మార్పులతో వెంటనే ఆమోదించేవారని సీనియర్లు గుర్తు చేస్తున్నారు. అంటే స్పీకర్-డిప్యూటీ స్పీకర్ తమ అధికారం-అవకాశం వినియోగించుకునేవారన్న మాట!

మిగతా.. 2లో

# గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం

- గిరిజన చట్టాలను కాపాడతాం
- రాజకీయ అవకాశాలు కల్పించి ఆర్థికంగా పైకి తెచ్చింది టీడీపీనే
- సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న తాండాలను పంచాయతీలుగా చేసి అధికారాలు ఇచ్చాం
- సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం
- ఆయన అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో నిలిచిపోతాయి
- సీఎం చంద్రబాబు నాయుడు
- సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన సీఎం

**ఉండవల్లి:** సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు.



బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### సంత్ సేవాలాల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తాం

నేడు పవిత్రమైన రోజు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 288వ జయంతిని

మిగతా.. 8లో




## ప్రజల భాగస్వామ్యంతోనే 'స్వచ్ఛాంధ్ర' సాధ్యం!

- పరిశుభ్రతతోనే ఆరోగ్యం, మెరుగైన సమాజం
- వైసీపీ 'చెత్త' పన్ను వేస్తే.. మేం సంపద సృష్టిస్తున్నాం
- 8 నెలల్లోనే అభివృద్ధి పరుగులు
- ఆడబిడ్డల జోలికొస్తే నేరస్తుల గుండెల్లో నిద్రపోతాం
- కందుకూరును ప్రకాశం జిల్లాలో కలిపేందుకు అందరికీ ఆమోదం అవసరం
- వెలుగొండను పూర్తిచేసి కందుకూరుకు నీరందిస్తాం
- కందుకూరు 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**నెల్లూరు, మహానాడు:** ఏపీని స్వచ్ఛాంధ్ర చేయాలని సంకల్పించాం. స్వచ్ఛమైన ఆలోచనలతోనే రాష్ట్రానికి మేలు జరుగుతుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలంతా నెలలో ఒక్కరోజైనా సమయం కేటాయించాలని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం దూబగుంటలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. గ్రామస్తులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజలతో నిర్వహించిన ముఖాముఖిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే ఎన్డీఏ ప్రభుత్వంలో అభివృద్ధిని పరుగులు పెట్టించిందన్నారు. మహిళల సంక్షేమం, భద్రతకు అధిక

మిగతా.. 8లో

# నేను కొందరికి నచ్చకపోవచ్చు

- నన్ను కొందరు అంగీకరించకపోవచ్చు.
- కానీ నా పని నేను చేస్తున్నాను
- ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలను నేను పట్టించుకోను
- తెలంగాణ రాష్ట్ర కులగణన దేశానికి రోడ్ మ్యాప్
- సబిత, తలసాని ఏ పార్టీలో గెలిచి, ఏ పార్టీలో మంత్రులుగా పనిచేశారు?
- కాంగ్రెస్ తరపున ప్రజలకు హామీ ఇచ్చింది నేను. అమలు చేయక పోతే అడిగేది నన్నే
- కేబినెట్ విస్తరణ నా ఒక్కడి నిర్ణయం కాదు
- మీడియాతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్ చాట్
- అంతకుముందు రాహుల్‌తో రేవంత్ భేటీ
- క్యాబినెట్, పీసీసీ కూర్పుపై చర్చ?
- కులగణనపై రేవంత్‌కు రాహుల్ అభినందన

**ఢిల్లీ:** "నేను కొందరికి నచ్చకపోవచ్చు. నన్ను అందరూ ఆమోదించకపోవచ్చు. మరికొందరు నన్ను



అంగీకరించకపోవచ్చు. ఎవరేమనుకున్నా, ఎవరెన్ని విమర్శలు చేసినా పట్టించుకోను కానీ నా పని నేను చేసుకుపోతా. ప్రజలకు కాంగ్రెస్ తరఫున ఎన్నికల హామీలిచ్చింది నేను. వాటిని అమలు చేయకపోతే ప్రజలు అడిగేది నన్ను మాత్రమే. బీసీ కులగణన చరిత్రాత్మకం. మంత్రివర్గ విస్తరణ నా ఒక్కడి చేతిలో లేదు. ప్రధాని మోదీని నేనేమీ విమర్శించలేదు. ఉన్నదే చెప్పా. బీజేపీ వాళ్లు కూడా అదే చెప్పారు. ఫిరా యింపుల గురించి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు.. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్ ఏ పార్టీలో గెలిచి ఏపార్టీలో మంత్రులయ్యారన్న

మిగతా.. 2లో

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నాం

- సేవా కార్యక్రమాల్లో ముందుండే ఎన్టీఆర్ ట్రస్ట్‌ను అభినందిస్తున్నాను
- తలసేమియా బాధితులకు అండగా మ్యూజికల్ నిర్వహణ మంచి నిర్ణయం
- మంచి కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుంది
- ఎన్టీఆర్ లాగే నారా భువనేశ్వరి కూడా మొండిఘటం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- తలసేమియా బాధితుల కోసం ఏర్పాటు చేసిన యుఫోరియా మ్యూజికల్ నైట్ కు హాజరైన సీఎం చంద్రబాబు

**విజయవాడ, ఫిబ్రవరి 15:** ఈ సభకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తరపున ధన్యవాదాలు. హెరిటేజ్ నే కాదు, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ను కూడా అంతే సమర్థవతంగా నడిపించే శక్తి నారా భువనేశ్వరికి ఆయన తండ్రి ఎన్టీఆర్ నుంచి వచ్చింది.

ఎన్టీఆర్ లాగానే భువనేశ్వరి కూడా మొండిఘటం. మంచి



కార్యక్రమం జరగాలంటే సమర్థవంతమైన టీం ఉండాలి. ఆ టీమ్ లో భాగంగానే ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సీఈవో రాజేంద్ర కుమార్, గోపీ, ఇతర సిబ్బంది సమర్థవంతంగా పనిచేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, నా మిత్రుడు, రాష్ట్రానికి ఏదో చేయాలని తపించే వ్యక్తి పవన్ కల్యాణ్ , గౌరవనీయులు, నటలోనే కాదు సేవా కార్యక్రమాల్లోనూ తండ్రిని మించిన బిడ్డ,

మిగతా.. 2లో



08 ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి మోములో చిరునవ్వు!


07 అవినీతి ఆరోపణలొస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా


03 బిల్డర్స్‌కు స్వర్గధామం హైదరాబాద్


06 క్రైస్తవ బిడ్డలను తిరుమల నుంచి దింపే అధికారం సుప్రీం కోర్టుకూ లేదు


03 మోడీ పుట్టుకతో బీసీ కాదు

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 16, ఫిబ్రవరి 2025 ||







తలసేమియా బాధితులకు సహాయం అందించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'యుఫోరియా' పేరుతో ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ విజయవాడలో మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి సాదరంగా స్వాగతించారు.





## ఎన్టీఆర్ ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నాం

మొదటి పేజీ తరువాయి..

పద్మవిభూషణ్ నందమూరి బాలకృష్ణ,

ఎన్టీఆర్ ట్రస్ట్‌కు మొన్నటి వరకూ సేవలు అందించిన నారా లోకేష్ గారికి, ట్రస్ట్ సభ్యురాలు నారా బ్రాహ్మణి, నందమూరి తమన్, ఈ కార్యక్రమానికి వచ్చిన కుటుంబసభ్యులు, ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది, విద్యార్థులు, దాతలందరికీ అభినందనలు. మంచి కార్యక్రమానికి ప్రజలు ఇచ్చిన ఆదరణ మరువలేం. మీరు చూపించే సేవాభావానికి శిరసు వంచి సెల్యూట్ చేస్తున్నాను. తలసేమియా వ్యాధితో చిన్నారులు బాధ పడుతున్నారు. తలసే మియా బాధితులను ఆదుకునేందుకు ముందు కొచ్చిన ఎన్టీఆర్ ట్రస్ట్‌ను, నారా భువనేశ్వరి గారిని అభినందిస్తున్నాను. మ్యూజికల్ నైట్ నిర్వహణలో నా ప్రమేయం లేదు. నేను ఎవరికీ చెప్పలేదు. కానీ కార్యక్రమాన్ని బ్రహ్మాండంగా చేశారు.

### సమాజం కోసం ఎన్టీఆర్ తపించేవారు

ఎన్టీఆర్ అంటే తెలుగు జాతి పౌరుషం. మంచి పాలన మాత్రమే కాదు సమాజం కోసం ఎన్టీఆర్ నిరంతరం తపించారు. మా అత్తగారు బసవతారకం క్యాన్సర్ తో చనిపోయారు. ఆనాడు ఆవిడకు చికిత్స అందించేందుకు సరైన ఆస్పత్రులు లేవు. ఇంకెవరూ క్యాన్సర్ తో చనిపోకూడదని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ప్రారంభించారు.

నేను ముఖ్యమంత్రి అయ్యాక ఆస్పత్రిని అభివృద్ధి చేసి నిధులు వచ్చేలా చేశారు. బాలకృష్ణ ఆస్పత్రిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నారు. మా కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారు. ఫ్యాక్షన్ పాలిటిక్స్‌లో చాలామందిని చంపేశారు. నక్సల్స్ ఉద్యమంలో, యాక్సిడెంట్లలో ఎందరినో కోల్పోయాం. టీడీపీ కుటుంబసభ్యులు అనాథలు కాకూడదని ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్ స్థాపించాం.

ఆరోగ్యం, విద్య, విపత్తు సాయం, స్కిల్ డెవలప్ మెంట్, మహిళా సాధికారతలో ఎన్టీఆర్ ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టింది. రెడ్డీస్ ల్యాబ్ చైర్మన్ డాక్టర్ రెడ్డి చైర్మన్‌గా నాంది ఫౌండేషన్ ఏర్పాటు చేశాం. ఆయన ఆ ఫౌండేషన్ ను ఆనంద్ మహేంద్రాకు అప్పగించారు. బసవ తారకం ఆస్పత్రి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మంచి పేరు సంపా దించాయి. నందమూరి బాలకృష్ణ తల్లిపేరుతో వైద్య సేవలు అందిస్తున్నారు. నారా భువనేశ్వరి తండ్రి పేరుతో ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నారు. ఆ పుణ్య దంపతులకు దక్కిన గౌరవమిది. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి, ఎన్టీఆర్ ట్రస్ట్ శాశ్వతంగా ఉంటాయి. 11.11.11లో స్వర వేద కార్యక్రమం గచ్చిబౌలిలో పెట్టాం. అప్పుడు శివమణి వచ్చాడు. ఇప్పుడు తమన్ యుఫోరియా మ్యూజికల్ నైట్ కు ముందుకొచ్చారు.

ఒక్కరూపాయి కూడా తీసుకోకుండా తలసేమియా బాధితులకు అండగా నిలిచిన తమన్ ను అభినందిస్తున్నాను. నా మిత్రుడు పవన్ కల్యాణ్ టికెట్ తీసుకోకుండా రూ. 50 లక్షలు విరాళం ఇచ్చారు. మంచి కార్యక్రమానికి ముందుకొచ్చిన ఆయన్ను అభినందిస్తున్నాను. 28 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్, 33 ఏళ్లుగా హెరిటేజ్ ను నా కుటుంబసభ్యులు సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు.

### సేవా భావం ప్రతి ఒక్కరిలో రావాలి

సమాజం వల్లే మనం పైకి వచ్చాం. ఆ సమాజానికి సేవ చేయడం మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ సంపాదనలో కొంతభాగం సేవా కార్యక్రమాలకు వెచ్చించాలి. అవనిగడ్డలో తుపాను వచ్చినా ,రాయల సీమలో కష్టమొచ్చినా జోలి పట్టి ఆదుకున్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ .

ఈ కార్యక్రమానికి రావడం కోసం నేను కూడా టికెట్ తీసు కున్నాను. రూ. లక్ష ఇచ్చాకే నాకు టికెట్ ఇచ్చారు. ప్రజల మద్దతుతో ఎన్టీఆర్ ట్రస్ట్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు అన్నారు.

## ప్రజాసేవకే ఎన్టీఆర్ ట్రస్ట్ అంకితం

మొదటి పేజీ తరువాయి..

భయంకరమైన వ్యాధి తలసేమియా. ఆ వ్యాధితో బాధపడే బిడ్డలను ఆదుకోవాలన్న సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాము. ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం తలసేమియా బాధితుల జీవితాలకు మంచి భరోసా ఇవ్వడం.

ముఖ్యమంత్రి అయి ఉండీ ఒక సాధారణ వ్యక్తిగా టికెట్ కొని కార్యక్రమానికి వచ్చిన చంద్రబాబునాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు



తెలియచేస్తున్నాను. పవన్ కల్యాణ్ , నారా లోకేష్, బాలకృష్ణ గారికి కూడా నా హృదయపూర్వక ధన్యవాదాలు. రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండి ఊపిరి తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడుతుంటారు. అలాంటి వారికి ప్రతి రెండువారాలకు ఒకసారి రక్తమార్పిడి జరగాలి. అలాంటి వారి కష్టాలు, బాధలు చూశాక, వారిని కలిసిన సమయంలో వారికోసం ట్రస్ట్ ఏమి చేయగలదని ఆలోచించాము.

అప్పుడే తలసేమియా ట్రస్ట్ పెట్టాలని నిశ్చయించుకున్నాము. ఒక్కో తలసేమియా కేంద్రం ఏర్పాటుకు సుమారు రూ. 40 నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చవుతుంది. దానికోసమే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి తలసేమియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాము. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఏమీ ఆశించకుండా తన బృందంతో ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అంగీకరించారు. ఆయనకు, ఆయన బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

### ప్రజా సేవలో ఎన్టీఆర్ ట్రస్ట్

మాతో పాటు ఎంతోమంది ఈ ప్రయాణంలో మమ్మల్ని ముందుకు నడపడానికి ప్రోత్సాహం, ధైర్యం ఇచ్చారు. లోకంలో పుట్టిన ప్రతి ప్రాణి సుఖ,సంతోషాలతో ఉండాలని మా నాన్నగారు, స్వర్గీయ ఎన్.టీ.ఆర్ గారు భావించేవారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ను 1997 ఫిబ్రవరి 15న ఏర్పాటు చేశాము. 28 ఏళ్ల ట్రస్ట్ ప్రయాణంలో ఆరోగ్యం, విద్య, విపత్తు సహాయం, ఉపాధికల్పన, మహిళా సాధికారతకు విశేష సేవలందిస్తూ, లక్షలాది మందికి సాయం చేస్తున్నామనే సంతృప్తి మా ట్రస్ట్ కు మిగిలింది.

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుంటుంది. ట్రస్ట్ ద్వారా హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్నం, రాజమహేంద్రవరంలో నాలుగు బ్లడ్ బ్యాంకులు నిర్వహిస్తున్నాము. 4.91లక్షల యూనిట్ల రక్తం దాతల నుంచి స్వీకరించి, అవసరమైన 8.70లక్షల మంది పేషంట్లకు అందించాము. 13 వేలకు పైగా హెల్త్ క్యాంపులు నిర్వహించి, 20లక్షల మంది పేషంట్లకు దాదాపు రూ.23 కోట్ల విలువైన మందులు అందించాము.

సంజీవని ఉచిత క్లినిక్ లో భాగంగా 4 మొబైల్ ఆసుపత్రుల ద్వారా 2 లక్షల మందికి ఉచిత వైద్యసేవలు అందించడం గొప్ప విషయం. చదువుతోనే భవిష్యత్ అనే నానుడిని బలంగా నమ్మిన 2వేల మందికి పైగా అనాథపిల్లలకు ఉచిత విద్య, వసతి, ఆహారం అందించడంలో మా ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుంది.

### కరోనా సమయంలో ట్రస్ట్ ద్వారా సేవలు

ఆడబిడ్డలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని 7,531 మందికి టైలరింగ్, నెట్ వర్కింగ్, స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ అందించి ఉపాధి కల్పించాము. కోవిడ్ సమయంలో 3 లక్షల మాస్కులతో పాటు ఉచిత మందులు అందించాము. రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో రూ.కోటి30లక్షలతో ఆక్సిజన్ ప్లాంట్లను ట్రస్ట్ ఏర్పాటు చేసింది. కోవిడ్ సమయంలో ఎవరూ బయటకురాలేని స్థితిలో మా వాలంటీర్లు అందించిన సేవలు నిజంగా అభినందనీయం.

వారికి ఒక కాల్ వస్తే చాలు.. అర్ధరాత్రి అని కూడా లేకుండా సేవలు అందించారు. కోవిడ్ సమయంలో చనిపోయిన వారి అంతిమ సంస్కారాలు కూడా మా ట్రస్ట్ ద్వారా నిర్వహించాము. కర్నూలు వరదలు, విజయవాడ.. గోదావరి వరదలు, హుద్ హుద్ తుఫాన్ వంటి విపత్తుల సమయంలో లక్షలాది నిరాశ్రయులకు అండగా నిలిచి ఆదుకున్నాము. కడప జిల్లాలో అన్నమయ్య డ్యామ్ గేట్లు కొట్టుకుపోయినప్పుడు ఆ ప్రాంతాల్లో ప్రాణాలు కోల్పోయిన 48 కుటుంబాలకు, ఒక్కో కుటుంబానికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం చేశాము. ఇప్పటివరకు 22లక్షల మందికి విపత్తుల సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ సాయంచేసిందని గర్వంగా చెప్పగలను.

### రక్తదానం ప్రాణదానంతో సమానం

మీ అందరికీ ఒకటే విజ్ఞప్తి. రక్తదానం చేయడమంటే ప్రాణదానం చేయడమే. ఇక్కడకు వచ్చిన యువత మీ కుటుంబాలను, స్నేహితులను ప్రోత్సహించి ప్రతి ఒక్కరూ ట్రస్ట్ నిర్వహించే బ్లడ్ డొనేషన్ డ్రైవ్ లో పాల్గొనాలని కోరుతున్నాను. ఎందుకంటే మీరు దానం చేసే ప్రతి రక్తపు బొట్టు చాలామంది జీవితాలు నిలబెడుతుందని గుర్తుంచుకోండి. ఇన్ని సంవత్సరాలుగా మా ట్రస్ట్ ఇన్ని కార్యక్రమాలు చేయడానికి ఒక నాయకుడు.. ఒక విజనరీ ఆలోచనలున్నాయి.

అలానే మా బృందం చేసిన గొప్పసేవలు ఉన్నాయి. 24/7 కష్ట పడుతున్న మా బృందం సహాయసహకారాల వల్లనే ఇన్ని సేవా కార్య క్రమాలు చేపట్టగలుగుతున్నాము. ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి కారకులైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ రోజు ఈ కార్యక్రమం మరెన్నో మంచి పనులు చేసేందుకు ఎంతో స్ఫూర్తిగా నిలిచిందని నారా భువనేశ్వరి అన్నారు.

## ఇక సెలవు రోజుల్లోనూ రిజిస్ట్రేషన్లు

**అమరావతి, మహానాడు:**

ఏపీ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అందుబాటులోకి వచ్చింది. ఇకపై సెలవు రోజుల్లో కూడా రిజిస్ట్రేషన్ సేవల్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డైనమిక్ క్యూ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశపెడుతూ ఉత్తర్వులు జారీ చేసింది.




## అడుగు ముందుకు పడని అసెంబ్లీ కమిటీలు

మొదటి పేజీ తరువాయి..

కానీ ప్రస్తుత వ్యవహారం అందుకు భిన్నంగా జరు గుతోందని, సీనియర్ ఎమ్మెల్యేలు వ్యాఖ్యానిస్తు న్నారు. స్పీకర్–డిప్యూటీ స్పీకర్–శాసనసభా వ్యవహారాల మంత్రి –చీఫ్ విప్ మధ్య సమన్వయం కరవైందం టు న్నారు. వీరంతా తమకెందుకు వచ్చిన తలనొప్పి. పార్టీ ఆఫీసు చూసుకుంటుందులే అన్న వైఖరితో ఉన్నారంటున్నారు. సీఎం చంద్రబాబు వద్దకు వెళ్లి, కమిటీలు పూర్తి చేయాలన్న చొరవ ఎవరికీ లేదంటున్నారు.

పార్టీ–ప్రభుత్వ పనులపై నిమిషం తీరికలేకుండా ఉండే లోకేష్‌కు చెప్పి, కమిటీలు వేద్దామని చీఫ్ విప్ ఆంజనేయులు వాదించడంపై, సీనియర్లలో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. 'స్పీకర్ టీమ్ ఎంపిక చేసిన పేర్లను ఎలాగూ బాబుగారికి పంపిస్తారు. ఆయన మార్పు చేర్పులతో వాటిని ఆమోదిస్తారు. అది ఎలాగూ లోకేష్‌బాబు దగ్గరకు వెళుతుంది. అంతేగానీ లోకేష్‌కు పంపిస్తే ఆయన ఉండే బిజీలో ఈ కమిటీలే చూస్తారా? జనం సమస్యలు, శాఖల సంగతే చూస్తారా? స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మంత్రి, చీఫ్ విప్ పదవులు ఇచ్చింది ఎందుకు? ఆ పనులు కూడా లోకేష్–చంద్రబాబు చేయాలా? ఇలాంటి పద్ధతి గతంలో ఎప్పుడూ లేద'ని మాజీ మంత్రి, సీనియర్ సభ్యుడొకరు విస్మయం వ్యక్తం చేశారు.

ఇక కమిటీల ఎంపికను పార్టీ కార్యాలయమే చూసు కుంటుందన్న కొందరి ధోరణిపై, సీనియర్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడూ లేని సంప్రదాయాలు తీసుకువస్తున్నారని, అసెంబ్లీ కమిటీల ఎంపికపై పార్టీ ఆఫీసు ఎప్పుడూ జోక్యం చేసుకున్న దాఖలాలు లేవని గుర్తు చేస్తున్నారు. "ఇవన్నీ ఒకరిపై మరొకరు తప్పించుకునే లౌక్య రాజకీయాలు, రెండేళ్ల కాలపరిమితి ఉండే ఈ కమిటీలకు ఇవన్నీ ఎందుకు" అని ఓ సీనియర్ సభ్యుడు ప్రశ్నించారు.

కాగా శాసనమండలిలో వైసీపీ బలం ఎక్కువగా ఉన్నందున, మండలి చైర్మన్ కమిటీల ప్రక్రియకు అడ్డుతగులుతారన్న భావన సభ్యుల్లో కనిపిస్తోంది. ఆ మేరకు ఆయన కూడా వైసీపీ నుంచి ఒకరిద్దరి పేర్లను సూచిస్తే, దానిని కూడా ఆమోదించాల్సిన పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు. అయితే నిబంధనల ప్రకారం ఒకటి–రెండుసార్లు ఆయనకు జాబితా పంపినా ఆమోదించకపోతే, స్పీకర్ నేరుగా ఆ కమిటీ జాబితాను ప్రకటించవచ్చని సీనియర్లు స్పష్టం చేస్తున్నారు. పార్లమెంటరీ సంప్రదాయంలో రాజ్యసభ చైర్మన్‌ను గౌరవిస్తారు. కానీ అధికారాలన్నీ లోక్‌సభ స్పీకర్‌వే. అలాగే రాష్ట్ర స్థాయిలో శాసనమండలి చైర్మన్‌ను గౌరవిస్తారు. కానీ అధికారాలన్నీ స్పీకర్‌వే. కాబట్టి ఆయన తన అధికారాలు వినియోగించుకోవచ్చు' అని ఓ సభ్యుడు గుర్తు చేశారు.

పోనీ శాసనమండలి చైర్మన్ నుంచి సాంకేతికంగా ఇబ్బందులు వస్తాయనుకుంటే.. అసెంబ్లీ కమిటీల వరకూ ప్రకటించవచ్చని మరికొందరు సీనియర్లు సూచిస్తున్నారు. అంటే జాయింట్ కమిటీలు లేని వాటిలో శాసనసభ సభ్యులతో కమిటీలను భర్తీ చేసే వెసులుబాటు ఉన్న ప్పటికీ, దానిని కూడా సద్వినియోగం చేసుకోకపోవడంపై సీనియర్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

అసలు ఇవన్నీ అసెంబ్లీ వ్యవహారాల్లో నిష్ణాతుడని భావించి, ఏరికోరి అసెంబ్లీ సెక్రటరీ జనరల్‌గా నియమించిన ప్రసన్నకుమార్ చొరవ తీసుకుని.. పూర్తి చేయాల్సిన అంశాలని సీనియరు సభ్యులు స్పష్టం చేస్తున్నారు. 'సెక్రటరీ జనరల్ అని ఇప్పుడు కొత్తపేరు పెట్టారు. గతంలో అసెంబ్లీ సెక్రటరీనే ఉండేవారు. వారు చొరవ తీసుకుని సీఎం వద్దకు వెళ్లి కమిటీలపై చర్చించాలి. అంతకుముందు ఆయన స్పీకర్–డిప్యూటీ స్పీకర్–మంత్రితో చర్చించి ఆయన అభిప్రాయం తీసుకోవాలి. వాటిని సీఎం దృష్టికి తీసుకువెళ్లి, ఆయన సలహా సూచనలతో కమిటీలు వేయాలి. సీఎంకు సహజంగా సమయం ఉండదు. ఆయనకు దీనికంటే ముఖ్యమైన సమస్యలు చాలా ఉంటాయి కాబట్టి. అయినా కమిటీల కోసం సమయం తీసుకుని వాటిని పూర్తి చేయాల్సిన బాధ్యత సెక్రటరీ జనరల్‌దే. ఇదీ పద్ధతి. కానీ సెక్రటరీ జనరల్‌కు సీఎం వద్దకు వెళ్లి, సమస్యను పరిష్కరించే చొరవ లేనట్లు దీనితో స్పష్టమవుతుంది. లేకపోతే ఎనిమిది నెలల నుంచి కమిటీలు ఎందుకు వేయలేదు? అని సీనియర్ సభ్యులు ప్రశ్నిస్తున్నారు.

నిజానికి గతంలో అసెంబ్లీ ఇన్చార్జి సెక్రటరీగా ఉన్న సత్యనారాయణ, ఇలాంటి వ్యవహారాల్లో చొరవ తీసుకుని ముందుగా స్పీకర్‌తో చర్చించి, తర్వాత సీఎంకు సమస్యలు వివరించేవారు. సీఎం కూడా వెంటనే స్పందించేవారు. అసెంబ్లీ వ్యవహారాలు, సెక్షన్లపై సత్యనారాయణకు సంపూర్ణ అవగాహన ఉండేది. అందుకే ఆయన రిటైరయిన ప్పటికీ శాసనమండలికి తీసుకున్నారు.

అటు తెలంగాణలో కూడా అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అలాంటి చొరవ ప్రదర్శించారు. అంటే విషయ పరిజ్ఞానం ఏ స్థాయిలో ఉంటే ఆయనను కొనసాగిస్తారు? సీఎంల సమయం తీసుకుని మరీ అసెంబ్లీ వ్యవహారాలను వారితో చర్చించేవారు. ఇప్పుడు కూడా ఆయన అదే పద్ధతి పాటిస్తున్నారు.

ఎందుకంటే అసెంబ్లీకి సర్వాధికారి స్పీకర్ అయినప్పటికీ.. పాలనాధికారి, కార్యనిర్వహణాధికారి మాత్రం కార్యదర్శులే. వారు చొరవ తీసుకోకపోతే ఆ సమస్యలను, మరెవరూ సీఎంల దృష్టికి తీసుకువెళ్లలేరు. ఈ విషయంలో శాసనసభ కార్యదర్శులు–ఇన్చార్జి కార్యదర్శులుగా సత్యనారాయణ–నర్సింహాచార్యులు సక్సెస్ అయ్యారన్నది నిస్సందేహం. రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య సీఎంలుగా ఉన్నప్పుడు సభ జరుగుతున్న రోజుల్లో.. అసెంబ్లీ కార్యదర్శితో ఉదయమే చర్చించేవారు. చీఫ్ విప్, శాసనసభా వ్యవహారాల మంత్రి కూడా ఆ సమావేశంలో ఉండేవారు.

కాగా.. శాసనమండలి చైర్మన్‌తో ఇబ్బందులు ఉంటే.. అసెంబ్లీ కమిటీలయినా పూర్తి చేయాలని సీనియర్లు సూచిస్తున్నారు. ఇప్పటికే ఎనిమిది నెలల సమయం వృథా అయిపోయిందని గుర్తు చేస్తున్నారు.

### బడ్జెట్‌లోగా వేస్తాం: కేశవ్

కాగా అసెంబ్లీ కమిటీల ఆలస్యంపై శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను వివరణ కోరగా.. ఈ బడ్జెట్ సమావేశాల లోపు కమిటీలు ప్రకటిస్తామన్నారు. ఆలస్యానికి కొన్ని సాంకేతిక కారణాలున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో అందరినీ సమన్వయం చేసుకోవడం, ఏకాభిప్రాయం సాధించడం ముఖ్యమన్నారు.

## నేను కొందరికి నచ్చకపోవచ్చు

మొదటి పేజీ తరువాయి..

విషయాన్ని ఎందుకు చెప్పడం లేద"ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే.. తెలం గాణ కులగణనపై పూర్తిగా రాహుల్ గాంధీకి వివరిం చాను. పూర్తి శాస్త్రీయంగా కులగణన చేశాం. తెలం గాణలో బహిరంగ సభ ఉంటుంది. దానికి రావాలని రాహుల్ గాంధీని కోరాను. రాహుల్ గాంధీ చెప్పిన ఆదేశాలను ఫాలో అయ్యాను. తెలంగాణ రాష్ట్ర కులగణన దేశానికి రోడ్ మ్యాప్.

ప్రతిపక్షాలు కావాలనే కులగణనపై రాద్ధాంతం చేస్తున్నాయి. రాజకీయ కోణంలో కాదు ప్రజా సంక్షేమ కోణంలోనే కులగణన జరిగింది. ప్రజలను ఉద్రేకపరిచే ప్రయత్నం చేస్తున్నాయి. ఎక్కడ లెక్క తప్పలేదు. అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు బిల్లు తీసు కొస్తాం. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఎలా ఉంటుందో చూడాలి. సుప్రీంకోర్టు తీర్పు కంటే ముందే, కేటీఆర్ ఏదేదో చెప్తున్నాడు. సబిత ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ లు ఏ పార్టీలో గెలిచి, ఏ పార్టీలో మంత్రులుగా పనిచేశారు?

ప్రధానిని కించపరిచేలా నేను మాట్లాడలేదు. ఉన్నది ఉన్నట్టుగానే చెప్పాను. బిజెపి నేతలు సైతం అదే విషయాన్ని ధృవీకరించారు, ఒప్పుకుంటున్నారు. నేను కొందరికి నచ్చకపోవచ్చు. నన్ను కొందరు అంగీకరిం చక పోవచ్చు. కానీ నా పని నేను చేస్తున్నాను. నన్ను ప్రశ్నించే పరిస్థితి తెచ్చుకోను.

కాంగ్రెస్ తరపున ప్రజలకు హామీ ఇచ్చింది నేను. అమలు చేయక పోతే అడిగేది నన్నే. కొంతమంది నాపై అబద్ధపు ప్రచారాలు చేసి, పైశాచిక ఆనందం పొందు తున్నారు. కేబినెట్ విస్తరణ నా ఒక్కడి నిర్ణయం కాదు. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలను నేను పట్టించుకోను. పీసీసీ కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై కొందరు పైశాచిక ఆనందం కోసం ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్నారు.

### రాహుల్‌తో రేవంత్ భేటీ

కాగా అంతకుముందు రేవంత్ కాంగ్రెస్ కీలకనేత రాహుల్‌గాంధీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బీసీ కులగణనపై వారిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలిసింది. దేశంలోనే తొలిసారిగా కులగణనను శాస్త్రీయంగా నిర్వహించి, తన మాట నిలబెట్టినందుకు రేవంత్‌ను రాహుల్ అభినందించినట్లు సమాచారం. వర్గీకరణ, కులగణనతో తీసుకున్న అనుకూల నిర్ణయాల వల్ల బీసీ, మాదిగ వర్గాలు సంతోషంగా ఉన్నట్లు రేవంత్ వివరించినట్లు తెలిసింది. ఇక మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పుపైనా వారిద్దరి మధ్య చర్చ జరిగినట్లు చెబుతున్నారు. ఇదిలాఉండగా సూర్యాపేట, గద్వాలలో నిర్వహిస్తున్న భారీ బహిరంగసభలకు రావాలని రాహుల్‌గాంధీని ఆహ్వానించారు.




నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో శనివారం పట్టణ యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, కౌన్సిలర్లు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, మరియు ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



గుడివాడ నియోజకవర్గం టీడీపీ అబ్జార్వర్ గా బాధ్యతలు చెప్పట్టిన యలగాల నూకానమ్మ యాదవ్

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 16, ఫిబ్రవరి 2025

# 100% సర్వే జరిగింది అని చెప్పలేదు

- ప్రధానమంత్రి పుట్టుకతో బీసీ కాదు.. కన్వర్టెడ్ బీసీ
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్: తెలంగాణ ప్రభుత్వం దేశంలో మొట్టమొదటిసారిగా మా నాయకుడు రాహుల్ ఎన్నికల హామీ మేరకు భారత్ జూడో పాదయాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా తిరిగే సందర్భంలో ప్రజల ఆకాంక్షల కనుగుణంగా ఎవరికివంతో వారికంతా రావాలని దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కుల సర్వే చేస్తామని హామీ ఇచ్చారు.

దానిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పక్షాన లక్ష మంది ఉద్యోగులతో 150 ఇళ్లకు ఒకరు చొప్పున కుల సర్వే జరిగింది. మేము 100% సర్వే జరిగింది అని చెప్పలేదు. 3.1 % అందులో హైదరాబాద్ నగరంలో రెండున్నర లక్షల ఇళ్లు మొత్తం, మూడు లక్షల 54 వేల ఇల్లు మిగిలిపోయాయని చెప్పడం జరిగింది. ఒక కోటి 15 లక్షల ఇళ్లకు గాను ఒక కోటి 12 లక్షల ఇళ్లలో సర్వే జరిగింది.

ఈ సర్వే జరిగిన సందర్భంలో అన్ని రాజకీయ పార్టీలు సర్వే జరగాలని తీర్మానానికి అరకొరా మద్దతు ఇచ్చి. సర్వే జరిగిన తర్వాత కూడా శాసనసభలో చర్చకు పెడితే అరకోరా మద్దతు ఇచ్చి వాళ్ల యొక్క బుద్ధిని చాటుకున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ కోసం జరుగుతున్న ఈ కులాల సర్వేలో అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారు

ముఖ్యమంత్రి నిన్న కాంగ్రెస్ శ్రేణుల సమావేశంలో మాట్లాడింది భారత ప్రధానమంత్రి పుట్టు బీసీ కాదు. 1994లో చరణ్ దాసు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మారిందా? ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్చుకున్నారా? అనే అంశాన్ని పక్కన పెడితే.. ఒకప్పుడు ఆయన బీసీ కన్వర్ట్ గా మారారు.

కిషన్ రెడ్డి మిగతా కులాల గురించి మాట్లాడుతున్నారు. దేశంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్ మిగతా బిజెపి నాయకులను అడుగుతున్నా.. ప్రధానమంత్రి కులానికి సంబంధించిన ప్రస్తావన తెచ్చి. తెలంగాణ బలహీన వర్గాలకు అన్యాయం చేసే ప్రయత్నం మానుకోండి. 1994 లో అయ్యాడా? 2004 లో ముఖ్యమంత్రి అయిన తరువాత అయ్యాడా అనేది ఐదారు సంవత్సరాల తేడా కావచ్చు.

తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం జరుగుతున్న సర్వేకు మిగిలిన వారికి 16 వ తేది నుండి 28 తేదీ వరకు అవకాశం ఇచ్చాం. మీకు వీలైతే హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు కాబట్టి, ఎక్కడైనా మిస్ అయిన వారిని చైతన్యపరిచి తెలంగాణ జనాభా లెక్కల్లో ఉండాలని చెప్పండి. కుల సర్వే జనాభా లెక్కల్లో పేర్లు ఇయ్యక సమాచారం ఇవ్వక స్పందించక ఏది పడితే అది మాట్లాడితే మంచిది



కాదు. తెలంగాణ ప్రభుత్వం చేసిన సర్వే ను చట్టబద్ధం చేయడానికి క్యాబినెట్ లో పెట్టి తెలంగాణ జనాభా లెక్కల్లో 56% బీసీలు వచ్చారు. వాళ్ళకి 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన దానికనుగుణంగా క్యాబినెట్ తీర్మానం చేయబోతున్నాం. క్యాబినెట్ తీర్మానం తో పాటు శాసనసభలో చట్టం తీసుకొస్తాం రాజకీయ విద్య ఉపాధి అవకాశాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని శాసనసభ వేదికగా చట్టం చేయబోతున్నాం. ఈ అంశానికి మీరు మద్దతు ఇస్తున్నారా వ్యతిరేకమా చెప్పాలి. ఈ ప్రతిపాదనను తీసుకుపోయి ఢిల్లీలో ప్రధానమంత్రిని ఒప్పిస్తారా లేదా?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి మాట్లాడుతున్నారు. ప్రధానమంత్రి పుట్టుకతో బీసీ కాదు కన్వర్టెడ్ బీసీ అని మీరే ఒప్పుకుంటున్నారు. 2001 లో ముఖ్యమంత్రి అయిన తర్వాత కన్వర్టెడ్ బీసీ అని మేము అంటున్నాం. కానీ అంతకుముందే మీ ముఖ్యమంత్రి చేశారని మీరు అంటున్నారు. మీరు పుట్టుకతో బీసీ కాదని ఒప్పుకున్నారు

**ఢిల్లీ: బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.**





ఆత్మకూరు APREI సొసైటి బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలో విద్యార్థినిల కోరిక మేరకు తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ యూనిట్ ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి









# బిల్డర్స్‌కు స్వర్గధామం హైదరాబాద్

- హైదరాబాదును గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకున్నాం
- ఆదాయం కంటే హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్యమే మాకు ప్రధానం
- హైదరాబాదులో డీజిల్ వాహనాలను దశలవారీగా ఎలక్ట్రికల్ వాహనాలుగా మారుస్తాం
- ప్రపంచ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ.. ఆ ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్ణయాలు
- మూసి పునర్జీవనానికి ముందుకు పోతాం.. ఆధునిక దేశాల బాటలో తెలంగాణను నడిపిస్తాం
- రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం హైదరాబాద్ అభివృద్ధికి పదివేల కోట్లు
- రాష్ట్రంలో బిల్డర్స్‌కు సంపూర్ణ సహకారం
- హైదరాబాద్ నోవాటెల్ లో జరిగిన బిల్డర్స్ గ్రీన్ తెలంగాణ సమ్మిట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్: బిల్డర్స్, డెవలపర్స్ ను రాష్ట్ర ప్రభుత్వం గౌరవప్రదమైన పౌరులుగా చూస్తుంది, వారు సంపద సృష్టికర్తలు, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు వారికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం నోవాటేల్‌లో జరిగిన తెలంగాణ బిల్డర్స్ గ్రీన్ సమ్మిట్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

బిల్డర్స్‌కు ఎలాంటి ఇబ్బందులు లేని కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది, ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేసి బిల్డర్స్, డెవలపర్స్ ను ఇబ్బంది పెట్టే పని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే వ్యక్తులుగా బిల్డర్ కు సంపూర్ణ సహకారం అందిస్తాం, బిల్డర్స్కు హైదరాబాద్ స్వర్గధామం లాంటిదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఒక యువ రాష్ట్రం, ప్రపంచ పటంలో రైజింగ్ గా కనిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు.

నెట్ జీరో సిటీ ఒప్పందం చేసుకొని హైదరాబాద్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుంది అన్నారు. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

హైదరాబాదును గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకుంటున్నామని, ఢిల్లీ ప్రజలు స్థానికంగా ఉండేందుకు ఇబ్బందులు పడుతున్నారు ఒక సీజన్లో అక్కడి నుంచి పౌరులు వలస వెళ్లి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.. ఆ దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా ఉండేందుకు పలు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.

హైదరాబాద్ నగరంలోని డీజిల్ వాహనాలను దశలవారీ ఎలక్ట్రికల్ వాహనాలుగా మారుస్తున్నట్టు తెలిపారు. ఎలక్ట్రికల్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన ఆదాయాన్ని కోల్పోయి రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించేందుకు కూడా





వెనుకాడ లేదని తెలిపారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాదును తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

ఆదాయం కంటే హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్యమే మాకు ప్రధానం అన్నారు. ఫోర్త్ సిటీ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ. ప్రపంచ కేంద్రంగా ఫోర్త్ సిటీని తీర్చి దిద్దుతాం అన్నారు. నెట్ జీరో సిటీ నిర్మాణంలో భాగంగా ఈ ప్రాంతంలో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయాలు తీసుకుందని వివరించారు.

మూసి పునర్జీవనం రాష్ట్ర చరిత్రలో ఒక మైలు రాయి, దశాబ్ద కాలంగా కాలుష్య కాసారంతో ప్రజలు జీవించడానికి ఇబ్బంది పడుతున్నారు.. ఈ నదిలో పరిశుభ్రమైన నీరు పారించి.. మూసి హైదరాబాద్కు ఒక వరంలా మారుస్తాము, హైదరాబాదును అద్భుత నగరంగా తీర్చిదిద్దుదాం అన్నారు. ఈ క్రమంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎంత ఖర్చు అయినా ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.

హైదరాబాద్ చుట్టుపక్కల పెట్టుబడులకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు దావోస్లో పర్యటించి 1.80 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారని వివరించారు. 2029-30 కి 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా కొత్త విద్యుత్ పాలసీలో స్పష్టం చేశామని, 35 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు పోతున్నట్టు తెలిపారు.

ఆధునిక దేశాల బాటలో తెలంగాణను నడిపించేందుకు కేవలం అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాదు నగరానికి ఒక ఏడాదిలో పదివేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం హైదరాబాదును ఉన్నత స్థానానికి తీసుకువెళ్లిందని తెలిపారు.

# మోదీ కులం, రాహుల్ మతంపై చర్చకు సిద్ధమా?

- రాహుల్ కు ఒక కులం లేదు.. మతం లేదు.. జాతి లేదు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ అంశమే రెఫరెండమా?
- బీసీల్లో ముస్లింలను కలిపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు
- మతపరమైన రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం
- బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి పంపితే కేంద్రాన్ని ఒప్పిస్తా
- రాజాసింగ్ హిందూ ధర్మం కోసం పోరాడే నాయకుడు
- ధర్మ పోరాటంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారు
- రాజాసింగ్‌కు అభ్యంతరాలుంటే అంతర్గతంగా మాట్లాడాలి
- మీడియాకు ఎక్కడం సరికాదు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- రూ.12.75 లక్షల వరకు ఐటీ మినహాయింపుపట్ల టీఎన్జీవో నాయకుల హర్షం
- బండి సంజయ్‌ను సన్మానించిన టీఎన్జీవో నేతలు

హైదరాబాద్: కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి మోదీది ఏ కులం? రాహుల్ గాంధీది ఏ మతం అనే అంశాలపై చర్చకు తాము సిద్ధమని, ఇదే అంశాన్ని రెఫరెండంగా భావిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లోకి వెళదామా? అంటూ కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు.

కుల గణన తప్పుల తడక, బీసీ జాబితాలో ముస్లింలను కలపడంపట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రధాని కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవాకులు పేలుతున్నారని మండి పడ్డారు. ముస్లింలను బీసీ జాబితాలో కలిపి రిజర్వేషన్ల జాబితాను కేంద్రానికి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

"మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదు. ఈ విషయం తెలిసి కూడా కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. ప్రజలకు, బీసీ సంఘాలకు ఈ విషయం తెలుసు"అని వ్యాఖ్యానించారు. ఈరోజు హైదరాబాద్ లోని టూరిజం ప్లాజాలో ఎనిమీ ప్రాపర్టీస్ (శత్రు ఆస్తులు)పై కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ పై విధంగా స్పందించారు. ఏమన్నారంటే....

తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ పై సమీక్ష నిర్వహించాం. రంగారెడ్డి, హైదరాబాద్, కొత్త గూడెం, వికారాబాద్ జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్(శత్రు ఆస్తులు) ఉన్నాయి. చాలా ఆస్తులు ఆక్రమణలు జరిగాయి. వాటిని ఏ విధంగా స్వాధీనం చేసుకోవాలి. నిబంధనలకు అనుగుణంగా పొజిషన్ లో ఉన్న సామాన్య ప్రజలు, రైతులకు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలేమిటి? అనే అంశాలపై పూర్తిస్థాయిలో సర్వే, రికార్డ్స్ పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరాము.

గతంలో పాకిస్తాన్ తో యుద్ధం సందర్భంగా ఇండియా నుండి పాకిస్తాన్ వెళ్లిన ప్రజలు, ఇక్కడ తమ ఆస్తులను వదిలేసి వెళ్లారు. అట్లాగే పాకిస్తాన్ నుండి ఇండియాకు వచ్చిన వాళ్లు అక్కడ తమ ఆస్తులను వదిలేశారు. అయితే ఆ ఆస్తులు పాకిస్తాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించి అమ్మేసుకుంది. ఈ నేపథ్యంలో దేశంలోని ఎనిమీ ప్రాపర్టీస్ ను కూడా అమ్మేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని నిర్ణయించాం. తెలంగాణలో దాదాపు రూ.10 వేల కోట్ల విలువైన ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని అంచనా వేస్తున్నాం. మార్చి నెలాఖరులోపు ఆయా ఆస్తులకు సంబంధించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించాం.

మనిషి పుట్టిన వెంటనే కులం పేరు పెడతామా? రేవంత్ రెడ్డికి అట్లనే చేశారా? ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ ప్రధానిపై మాట్లాడేటప్పుడు అవాకులు, చవాకులు మాట్లాడతారా? రేవంత్ విజతకే వదిలేస్తున్నా. మోదీ ముమ్మాటికీ బీసీనే. 1994లోనే గుజరాత్ లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే మోదీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చింది. ఈ దేశంలోని వెనుకబడిన వర్గాలు, అగ్రవర్ణ పేదలు, దళిత జాతి మొత్తం మోదీ తొలిసారి ప్రధానమంత్రి కాగానే సంబురాలు చేసుకున్నారు.

మోదీ సైతం తన తొలి కేబినెట్ లో 27 మంది బీసీలను మంత్రులుగా చేశారు. అట్లాగే 12 మంది దళితులను, 8 మంది ఎస్టీలను మంత్రులుగా చేశారు. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎంత మంది బీసీలున్నారు? ఇద్దరు మాత్రమే. మరి కుల గుణన సర్వేలో 46 శాతం మంది బీసీలున్నట్లు మీ ప్రభుత్వం లెక్క తేల్చింది. అంతకుముందు కేసీఆర్ హయాంలో సర్వే చేస్తే 51 శాతం బీసీలున్నట్లు తేల్చారు. ఈ లెక్కన మీ ప్రభుత్వంలో ఎంత మంది మంత్రులుండాలి? మరి మీరు ఎంత మందికి అవకాశం కల్పించారు?



అసలు మోదీ కులం గురించి చర్చించాల్సిన అవసరం ఏముంది?

ఆ విషయానికొస్తే... రాహుల్ గాంధీ కులం, మతం, జాతి గురించి చర్చ చేయాలి. ఎందుకంటే రాహుల్ గాంధీ తాత ఫిరోజ్ ఖాన్. ఆయన తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్. ఇటలీ దేశస్తురాలు. మరి రాహుల్ ఏ కులమని ప్రోత్సహిస్తున్నారు. రాహుల్ కు ఒక కులం లేదు, మతం లేదు, జాతి లేదు. మరి అట్లా చర్చ చేయాలంటే టెన్ జన్ ఫథ్ నుండే రాహుల్ కులం, మతం గురించి చర్చ చేద్దామా? దీనికి రేవంత్ ఏం సమాధానం చెబుతారు.

రేవంత్ తీరు కొరివితో తలగోక్కోవడమంటే ఇదే. రేవంత్ కు దమ్ముంటే... మోదీ బీసీయా కాదా? రాహుల్ గాంధీ కులం, మతంపై ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెఫరెండంగా భావిద్దామా?

నేనడుగుతున్నా 6 గ్యారంటీలపై ప్రజలు నిలదీస్తుంటే వాటిపై చర్చ చేయకుండా, సమాధానం చెప్పకుండా రేవంత్ రెడ్డి డైవర్షన్ పొలిటిక్స్ చేస్తున్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి ఇస్తామన్నరు. తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నరు. ఉద్యోగులను పీఆర్సీని అమలు చేస్తామన్నారు. కానీ ఏమీ చేయలేదు.

నిరుద్యోగుల పక్షాన కొట్లాడి జైలుకు పోయింది బీజేపీ. వాళ్లకు అండగా ఉన్నది బీజేపీ. ఇచ్చిన మాట ప్రకారం రోజ్ గార్ మేళా కింద 9.25 లక్షల ఉదయోగాలను భర్తీ చేసింది బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం. మరి మీరు చేసిందేమిటి? 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 50 వేల మందికి ఉద్యోగాలిచ్చినట్లు చెప్పుకుంటున్నారు. సిగ్గుండాలే.

బీసీ జాబితాలో ముస్లింలను కలిపితే కేంద్రం ఒప్పుకునే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లుకు మేం వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టి రాజకీయం చేయడానికి రేవంత్ రెడ్డి డ్రామాలాడుతున్నారు. కాంగ్రెస్ కు దమ్ముంటే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించాలి. అట్లాగే పూర్తిస్థాయిలో కులగణన చేసి బీసీ జనాభా లెక్క తేల్చాలి. ఆ తరువాత కేంద్రానికి పంపితే ఒప్పించి ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటాం. అంతే తప్ప బీసీ జాబితాలో ముస్లింలను కలిపి రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రానికి పంపితే ఒప్పుకునే ప్రసక్తే లేదు. మత రిజర్వేషన్లను వ్యతిరేకించి తీరుతాం. అది తెలిసి కూడా కేంద్రానికి పంపిస్తాం... ఆమోదించాలని మాట్లాడటం విడ్డూరం.

అసలు బీసీ జాబితాలో ముస్లింలను కలపడంవల్ల బీసీలకు దక్కాల్సిన విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో, నిధులు కేటాయింపులతో తీవ్రమైన అన్యాయం జరిగే ప్రమాదముంది. ఇప్పటికే ముస్లింలకు మైనారిటీ కోటాలో లాభం చేకూరుస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాలోనూ లబ్ది పొందుతున్నారు. మళ్లీ బీసీ జాబితాలో కలపడం ఏంది? అట్లా చేస్తే బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి గెలుస్తారు. అప్పుడు బీసీలకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది. ఇగ బీసీలకు చేసిన లాభమేంది? కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. ఒకవర్గానికి మేలు చేసేందుకు బీసీలను రాచిరంపాను పెడుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లంతా తమ ఓటును ఆయుధంగా మార్చుకుని కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరుతున్నా.

కాంగ్రెస్ కులగణన సక్రమమైతే రీ సర్వే ఎందుకు చేస్తున్నారు? తెలంగాణలో 3 కోట్ల 95 లక్షల ఆధార్ కార్డులున్నట్లు నివేదికలున్నయ్. ఆధార్ తీసుకోని వారి శాతం మరో 10 శాతం ఉన్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన తెలంగాణ జనాభా 4 కోట్ల 30 లక్షలు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే చేసి 3 కోట్ల 70 లక్షల జనాభా ఉన్నట్లు తేల్చడమేంది? మిగిలిన 60 లక్షల మంది ప్రజలేమైపోయారు? కాంగ్రెస్ చంపేసిందా? మీకు దమ్ముంటే ఇంటింటికీ వెళ్లి కుల గణన చేయాలి. ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి కేంద్రానికి పంపాలి. అంతే తప్ప హిందూ జనాభా తగ్గించి ముస్లిం జనాభా పెంచి నివేదిక పంపుతామంటే ఊరుకునే ప్రసక్తే లేదు...

రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.... ఒక కులానికే బీజేపీలో పదవులిచ్చారని అనడం కరెక్ట్ కాదు. గత ఎన్నికల్లో బీసీ వ్యక్తిని సీఎం చేస్తామని బీజేపీ ప్రకటించింది. అట్లాగే అంతకుముందు బీసీనైన నాకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చారు. బీసీ అయిన లక్ష్మణ్ కు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం తోపాటు పార్లమెంటరీ బోర్డు పదవి ఇచ్చింది. బీసీని సీఎం చేస్తానని ప్రకటించింది కాబట్టి ఓసీ అయిన కిషన్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది.

అయినా పార్టీ నియమనిబంధనల ప్రకారం పదవులిస్తారు. ఏదైనా అభ్యంతరాలుంటే పార్టీలో అంతర్గతంగా చర్చించాలి. అంతే రోడ్డుకు ఎక్కడం సరికాదు. రాజాసింగ్ కు ఇబ్బందులుండొచ్చు. బాధ ఉండొచ్చు. ఆయన కమిట్ మెంట్ ఉన్న నాయకుడు. హిందుత్వవాది. చాలా మంచి వ్యక్తి. అనేక రకాలుగా ధర్మం కోసం పోరాడుతూ ఇబ్బంది పడ్డారు. ఆయన మావాడు. ఆయనతో నిన్న మాట్లాడిన. ఇకపైనా మాట్లాడతా. ఎందుకంటే మా పార్టీ నాయకుడు.





# మోడీ పుట్టుకతో బీసీ కాదు

- బండి సంజయ్ కష్టపడి పని చేసినా ఎన్నికల నాటికి తీసి పడేసింది
- సోనియా గాంధీ ఇటలీలో పుట్టినా భారతీయత పుణికి పుచ్చుకుంది
- పింక్ బుక్ ఓపెన్ చేయవద్దు అని కవితకు సూచనలు చేస్తున్నా
- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

హైదరాబాద్: 1994లో మోడీ గాన్సి అనే కులాన్ని బీసీలలో చేర్చారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా మోడీ లీగల్లి కన్వర్టే బీసీ అని అన్నారు. పదేళ్లలో ఓబీసీ ప్రధాని మోదీ బీసీలకు చేసింది ఏమి లేదు. కుల గణన దేశ చరిత్రలో నిలిచిపోయే అంశం. రేవంత్ రెడ్డి అన్న మాటలకు బీజేపీ నేతలు హైరానా పడుతున్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ ఏదేదో మాట్లాడుతున్నారు. బండి సంజయ్ పుట్టుకతో ఓబీసీ. మోడీ పుట్టుకతో బీసీ కాదు. బండి సంజయ్ కష్టపడి పని చేసిన.. ఎన్నికల నాటికి తీసి పడేసింది. బీసీల మీద బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే జన గణన తో పాటు కుల గణన చేయాలి. కుల గణన రీ సర్వే పూర్తి అయ్యాక చట్టం చేస్తాం. 9వ షెడ్యూల్ చట్ట సవరణ చేసి దేశంలోని బీసీ లకు కేంద్రంలో ఉన్న బీజేపీ మేలు చేయండి. సీఎం రేవంత్ రెడ్డి మోడీ కులం గురించి తప్పు మాట్లాడలేదు. అమిత్ షా కూడా దీనిని అంగీకరించారు. 24-7-1994 లో ఓసీ నుంచి ఓబీసీ లలో చేర్చారు. రాహుల్ గాంధీ తాత గురించి బట్టబాజి మాటలు బీజేపీ మాట్లాడుతుంది. గాంధీ కుటుంబం త్యాగాలు మర్చిపోయి బీజేపీ నేతలు మాట్లాడుతున్నారు. బీజేపీ నేతలు దేశం కోసం ఏం త్యాగం చేశారు?

రాహుల్ గాంధీ కులం దేశ ప్రజలకు తెలుసు. రాహుల్ గాంధీ కులం అడుగుతున్న మీరు దేశంలో కుల గణన చేసి ఆయన ఇంటికి వెళ్లి అడగండి. సోనియా గాంధీ ఇటలీ లో పుట్టి నా భారతీయత ను పుణికి పుచ్చుకుంది. ఇప్పటికే డిల్లీ స్కాం బయటపడింది. పింక్ బుక్ ఓపెన్ చేస్తే ఇంకా ఎన్ని స్కాం లు బయట పడతాయో తెలియదు. అందుకే పింక్ బుక్ ఓపెన్ చేయవద్దు అని కవిత కు సూచనలు చేస్తున్నాను. కేంద్ర మంత్రినని మర్చిపోయి బండి సంజయ్ మాట్లాడుతున్నారు. సెక్యులర్ దేశం అని బండి సంజయ్ గుర్తు పెట్టుకోవాలి.



**మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌కు లగ్జరీ కారును ఇచ్చిన బాలకృష్ణ**

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 16, ఫిబ్రవరి 2025 ‖



# జగన్ ట్రాప్‌లో ఎవరూ పడొద్దు

- ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఒక్క మంచి పనీ చేయలేదు
- ఉపాధ్యాయులకు బార్‌లు, బాత్రూముల దగ్గర విధులు సిగ్గుచేటు
- 64 లక్షల మందికి... రూ.33 వేల కోట్లు పెన్షన్ పంపిణీ
- నెలల్లో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు వివరించండి
- కూటమి అభ్యర్థికి ఓటేయమని ధైర్యంగా అడగండి
- ఐదేళ్లుగా పట్టభద్రులకు ఉద్యోగాలు లేవు
- ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశాల్లో ప.గో జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి

**తాడేపల్లిగూడెం/ తణుకు:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం తథ్యం అని ప.గో జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తాడేపల్లిగూడెం, తణుకుల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు పలు అంశాలపై కూటమి నేతలకు మంత్రి అవగాహన కల్పించారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి పని ఒక్కటి కూడా లేదన్నారు. అన్ని వ్యవస్థల్ని సర్వ నాశనం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని దుయ్యబట్టారు. ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారితో బార్ లు, బాత్రూముల దగ్గర విధులు చేయించి పవిత్రమైన వృత్తికి కళంకం తెచ్చారని, గురువులను మానసిక క్షోభకు గురి చేశారని మంత్రి మండిపడ్డారు.

ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. చెప్పినవన్నీ చేస్తామని... చేయలేని పనులను ఎప్పుడూ కూటమి చెప్పదని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. పెన్షన్ వెయ్యి పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టిందని ఎద్దేవా చేసిన ఆయన., కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క సంతకంతో వెయ్యి పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది అన్నారు.

గత ఐదేళ్లలో జగన్ రెడ్డి రోడ్ల నిర్వహణకు ఒక్క రూపాయి ఖర్చు చేయకపోవడంతో.. రోడ్ల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో... పక్క రాష్ట్రాల రాజకీయ నాయకులు కూడా చర్చించుకున్న విషయాన్ని గొట్టిపాటి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత యుద్ధ ప్రాతిపదికన రూ.వెయ్యి కోట్లతో రాష్ట్రంలో రహదారులకు మరమత్తులు చేశామని తెలిపారు.

అన్న క్యాంటీన్లు, మహిళలకు ఉచిత గ్యాస్ అందిస్తున్నామన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తవ్వగానే డిఎస్సీతో 17,500పైగా టీచర్ పోస్టుల భర్తీతో పాటు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవను కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనతో ఆర్థిక వ్యవస్థ ప్రతికూలంగా ఉన్నా... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు.

ఐదేళ్లు జగన్ విధ్వంసంతో నాశనమైన వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో.. ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని వాటిని వివరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలోనే.. ప్రతిపక్ష వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, విద్యావంతులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు జగన్ ట్రాప్ లో పడొద్దని మంత్రి గొట్టపాటి హితవు పలికారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి దైవ సమానులైన ఉపాధ్యాయులను తీవ్రంగా అవమానించారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గురువులను బోధన నుంచి దూరం చేసి... బార్లు, మరుగుదొడ్ల వద్ద విధులు చేయించిన దుర్మార్గుడు జగన్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను కేవలం విద్యా బోధనకు మాత్రమే పరిమితం చేస్తున్నామని తెలిపారు.

ఒక్క ఓటు కూడా వృథా కాకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రంలో ఇచ్చే పెన్నుతోనే ఒక నిలువు గీత పెట్టాలని, ఫోల్డింగ్ విషయంలోనూ జాగ్రత్తలు పాటించేలా చూడాలన్నారు. అదే విధంగా రెండో ప్రాధాన్యతా ఓటు విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండో ఓటు ఎవరైనా వేయమని అడిగానా ఎవరికీ వేయవద్దని ఓటర్లకు తెలిసేలా ప్రచారం చేయాలని కూటమి నేతలకు మంత్రి గొట్టిపాటి సూచించారు. తన శాఖకు సంబంధించి సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, ఉప సభాపతి రఘురామకృష్ణం రాజు, ఎమ్మెల్యే రాధాకృష్ణ, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# వంశీ ఫోన్ కోసం జల్లెడ

- పోలీసు కస్టడీపై సోమవారం నిర్ణయం

(బహదూర్)



వైఎస్సార్సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వినియోగించిన ఫోన్ కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. హైదరాబాద్లో ఆయన్ను అరెస్ట్ చేసే సమయంలో పోలీసులకు ఫోన్ దొరకలేదు. వంశీ వ్యక్తిగత సహాయకుడి ఫోన్‌మాత్రమే స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. వంశీ ఫోన్ దొరికితే కేసుకు సంబంధించిన కీలకమైన ఆధారాలు లభించినట్లేనని పోలీసులు భావిస్తున్నారు.

వంశీ సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకునేందుకు కోర్టు అనుమతి కోరుతూ పోలీసులు విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. న్యాయస్థానం అనుమతి రాగానే హైదరాబాద్, విజయవాడలని వంశీ ఇళ్లల్లో సోదాలు నిర్వహించే అవకాశం ఉంది. పోలీసుల దృష్టి మరల్చేందుకు వంశీ రెగ్యులర్ కాల్స్ కాకుండా వాట్సప్ కాల్స్‌లోనే మాట్లాడుతుంటారని సమాచారం. ఈ నేపథ్యంలో ఫోన్ లోని ఇంటర్ నెట్ ప్రోటోకాల్ డిటైల్ రికార్డు వివరాలు రాబడుతున్నారు.

శనివారం హైదరాబాద్‌కు చేరుకున్న విజయవాడ పటమట పోలీసులు రాయదుర్గం పోలీసుల సహకారంతో వంశీ ఫోన్ కోసం వెతికారు. దాదాపు 40 నిముషాలు జల్లెడ పట్టారు. ఫోన్ లోకేషన్ తెలిసినా.. ఫోన్ కనిపించటం లేదు. ఇప్పటికే వంశీ ఇంటి దగ్గర వారం రోజులుగా సీసీ ఫుటేజీని పోలీసులు సేకరించారు. ప్రస్తుతం వంశీ ఫోన్ లభిస్తే కీలక ఆధారాలు లభిస్తాయని పోలీసులు భావిస్తున్నారు.

ఇక కిడ్నాప్ ఉదంతంపై సత్యవర్ధన్ నుంచి 164 నమోదు కోసం కోర్టు అనుమతిని కోరారు. ఇక జైలులో వంశీ పరిస్థితిపై అధికారులు గట్టి నిఘా పెట్టారు. జైలు చుట్టూ 60 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే... జైలులో తన భర్తకు ప్రాణహాని ఉందదని వంశీ సతీమణి పంకజశ్రీ ఆందోళన వ్యక్తం చేశారు.

వైఎస్సార్సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని 10 రోజుల కస్టడీ కోరుతూ పటమట పోలీసులు విజయవాడ 4వ ఏసీఎంఎం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వంశీ ఫోన్ సీజ్ చేసేందుకు అనుమతినివ్వాలని పోలీసులు పిటిషన్లో కోరారు .పిటీషన్పై సోమవారం విచారణ జరగనుంది.

గన్నవరం టీడీపీ కార్యాలయంలో డీటీపీ ఆపరేటర్ గా పనిచేసిన సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన కేసులో వంశీ ఏ1 నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసులో అరెస్టై ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అదే సమయంలో సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మరో ఇద్దర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. వంశీబాబు, గంటా వీర్రాజులను పటమట పోలీసులు అరెస్ట్ చేశారు. వంశీబాబు కారును సీజ్ చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఇప్పటివరకు ఐదుగురు అరెస్ట్ అయ్యారు.

# రేవంత్ రెడ్డికి మానసిక వ్యాధి

- జై తెలంగాణ అన్న వాళ్ళ మీదికి తుపాకీ ఎక్కుపెట్టిన చరిత్ర రేవంత్ రెడ్డి ది.
- కేసీఆర్‌ను బహిష్కరించాలన్న రేవంత్ రెడ్డి వాఖ్యలపై స్పందించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**వేల్పూర్ (నిజామాబాద్):** రేవంత్ రెడ్డి మానసిక వ్యాధి ఉంది. ముఖ్యమంత్రి గా ప్రజలేవరు ఆయన్ని గుర్తించడం లేదు. స్వంత పార్టీ నాయకులే ముఖ్యమంత్రి పేరు మర్చిపోతున్నారు. టీవీల్లో రేవంత్ రెడ్డి కనబడిన మీడియా వాళ్ళు మైక్ లు ముందర పెట్టిన ఆయన్ని వినరాని తిట్లు తిడుతున్నారు. ఆ ఫ్రస్టేషన్ లో మతి భ్రమించి ఇష్టమున్నట్టు మాట్లాడుతున్నారు.

కేసీఆర్ ను తెలంగాణ నుండి బహిష్కరిస్తారా ? ఎందుకు బహిష్కరిస్తారు ? తెలంగాణ అనే రాష్ట్రాన్ని పుట్టించింది కేసీఆర్. దిక్కు దివాన లేని నాడు ఒక్కడిగా బయలుదేరి 15 ఏండ్లు సుదీర్ఘ పోరాటం చేసి ,ఎన్నో పదవులు గడ్డి పోచల వదిలేసి, చావునోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారు. ఈ విషయం చిన్న పిల్లల నుండి ముసలి వాళ్ళ వరకు ఎవరిని అడిగిన చెబుతారు. రేవంత్ రెడ్డి చరిత్ర తెలియనిది ఎవరికి? జై తెలంగాణ అన్న వాళ్ళ మీదికి తుపాకీ ఎక్కుపెట్టిన చరిత్ర రేవంత్ రెడ్డి ది.

కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం తేకపోతే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవాడా ? కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం తేకపోతే రేవంత్ రెడ్డి ఆంధ్రపాలకుల మోచేతి నీళ్లు తాగుతూ బ్రతికేవాడు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ లాగానే ఆయన వ్యవహార శైలి ఉంది. రేవంత్ రెడ్డి నువ్వు కేసీఆర్ ని బహిష్కరించడం నీ కలలో మాట. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం నిన్ను శాశ్వతంగా బహిష్కరించే రోజు దగ్గరలోనే ఉంది. నీ పరిపాలన కీర్తి దేశం మొత్తం తెలిసిపోయింది.

మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం చేస్తే అక్కడ, ఢిల్లీ లో ప్రచారం చేస్తే కాంగ్రెస్ అక్కడ చిత్తుగా ఓడిపోయింది. ప్రజలు, చివరికి మీ కాంగ్రెస్ పార్టీ కూడా నిన్ను బహిష్కరిస్తుంది. రేవంత్ రెడ్డి ఇప్పటికైన నోరు అదుపులో పెట్టుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయు. కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణన అంతా బోగస్. నీ పై నమ్మకం లేక ప్రజలు ఎవరు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వే లో పాల్గొనలేదు,పాల్గొన్నవారు సరైన వివరాలు ఇవ్వలేదు. కేసీఆర్ చేసిన సమగ్ర సర్వే చేసినపుడు నీవు ఆ సర్వే ని వ్యతిరేకిస్తూ మాట్లాడిన మాటలు మర్చిపోయావ రేవంత్ రెడ్డి?

అడ్డమైన అధికారులను ఇంటికి పంపించి వ్యక్తిగత వివరాలు అడుగుతారా ? అని ఆ రోజు అనలేదా ? నెత్తి మీద తలకాయ ఉన్న ఏ ముఖ్యమంత్రి అయిన ఏ రూమ్ ఉంది,ఎక్కడ పడుకుంటారు అని అడుగుతారా అని అనలేదా ? మరి ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నారు? రేవంత్ రెడ్డి నువ్వు చేసిన కులగణన సర్వేలో బట్టె ఉందా గొర్రె ఉందా అని ఎందుకు అ డిగావు ? రేవంత్ రెడ్డి ..మీరు చేసిన కుల సర్వేలో 30 శాతం మంది కూడా పాల్గొనలేదు.

అన్ని బీసీ సంఘాలు రేవంత్ రెడ్డి చేసిన కులఘ ను తప్పులతడక అంటున్నాయి. బీసీల జనాభా ఎందుకు తగ్గాయని బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ సంబంధించిన ప్రజాప్రతినిధుల సైతం బీసీ గణనను తప్పుపడుతున్నాయి. ఆ సర్వే లెక్కలను కాల్చిపాడేయాలి అని అంటున్నారు.

ఏ మొహం పెట్టుకుని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు బీసీ ప్రజలు చైతన్యవంతులు అయ్యారు. ప్రజలకు క్షమాపణ చెప్పి అడ్డమైన ప్రశ్నలు తీసివేసి మళ్లీ కులగణన సర్వే చేయాలి. అప్పుడు ప్రజలు సర్వేలో పాల్గొంటారు.

# గిరిజనులకు ఎమ్మెల్సీ ఇచ్చే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా?



- కేసీఆర్ అంటే మరో సేవాలాల్
- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

**హైదరాబాద్:** పోడు భూములకు రైతుబంధు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ దే. గిరిజనులకు రిజర్వేషన్ పెంచిన గొప్ప నాయకుడు కేసీఆర్. గవర్నర్ కోటాలో గిరిజనులకు ఎమ్మెల్సీ ఇచ్చే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా? 95 గిరిజన గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించాం. రేవంత్ పాలనలో గిరిజన జాతి అనాథలుగా మారారు. బడ్జెట్ లో గిరిజన సంక్షేమానికి కేటాయింపులు లేవు. మిషన్ భగీరథతో గిరిజన తండాల్లో నీటి కష్టాలు లేకుండా చేశాం.

**పోడు భూములకు పట్టాలిచ్చిన ఘనత కేసీఆర్ దే: మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

పోడు భూములకు పట్టాలిచ్చి రైతు బంధు ఇచ్చాం. గిరిజనులకు రైతుబంధు ఎగ్గొట్టిన ఘనత రేవంత్ రెడ్డిది. గిరిజన గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించాం. గిరిజనులను అన్ని విధాలుగా ఆదుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే. కేసీఆర్ కిట్‌ల పంపిణీని బంద్ చేశారు. గిరిజనుల్లో నిర్మాణాత్మక మార్పు వచ్చింది. ఆటో కార్మికుల జీవితాలను రేవంత్ రెడ్డి ఆగం చేశాడు. రేవంత్ రెడ్డి అహంకారంతో మాట్లాడుతున్నాడు. కేసీఆర్‌పై చేస్తున్న అడ్డగోలు వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారు. ప్రభుత్వంపై ప్రజల నుంచి తిరుగుబాటు వస్తోంది

# ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారు?

- ముస్లింల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలి
- డెడికేటెట్ కమిషన్ నివేదికను వెంటనే బహిర్గతం చేయాలి
- ఖమ్మంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**ఖమ్మం:** కులసర్వే పూర్తి స్థాయి నివేదికను అసెంబ్లీలో పెట్టాలి. గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలి. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదు. డెడికేటెట్ కమిషన్ నివేదికను వెంటనే బహిర్గతం చేయాలి. అప్పుడే లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారు.




సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలి. టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణం. ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారమే బీసీలు 46 శాతం ఉన్నారు. రీసర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుంది. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుంది.

48 శాతం బీసీలు ఉంటే... ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారు ? స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయి. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుంది. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలి.

ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లీంలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోంది. ముస్లిం జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలి. ముస్లిం పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దు. ఓబీసీలకు రాజకీయ వాటా దక్కాలని దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నది.

2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నాం. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేది. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుంది. సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హెూదా సాధ్యమయ్యింది.

# ప్రశ్నిస్తానన్న పవన్ గుళ్ల వెంట తిరుగుతున్నారు

- అదాని సేవలో వైకాపా, కూటమి ప్రభుత్వాలు
- అదాని ఒప్పందాలని రద్దు చేయాలి
- నాడు బాక్సైట్ లీజు వద్దన్న బాబు ఇప్పుడు మాట్లాడరేం?
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ



**అనంతపురం:** డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు అవినీతిని ప్రశ్నిస్తానని చెప్పి.. ప్రజలు గెలిపించిన తర్వాత ప్రశ్నించడం మానేసి గుళ్ళు గోపురాలు తిరగడం మొదలు పెట్టారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ధ్వజమెత్తారు. కచ్చితంగా దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో అదాని సేవలో వైకాపా, కూటమి ప్రభుత్వాలు దొందు దొందే ప్రవర్తిస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ సందర్భంగా రామ కృష్ణ మాట్లాడుతూ అదానికి అనాదిగా వస్తున్న చట్టాలన్న అతిక్రమించి గిరిజన ప్రాంతాలలో 2000 ఎకరాల భూమి హైడ్రో ప్రాజెక్టు కోసం 2022లో కేటాయించారన్నారు. దానికోసం ఈ ప్రభుత్వం స్పందించ లేదన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏది అయితే బాక్సెట్ లీజు విషయంలో గిరిజన గిరిజన ప్రాంతంలో ఇవ్వకూడదని, ఇది ఎవరికీ దక్కకూడదని ప్రభుత్వ ఆస్తులు తీసుకోకూడదు అన్నారు. అలాంటి సమయంలో 2000 ఎకరాల విలువైన భూముల ఆదానికి అప్పగిస్తే, దానిపై 8 నెలలు గడిచిన ఏమాత్రం మాట్లాడడం లేదన్నారు. అమెరికాలో న్యూయార్క్ జిల్లా కోర్టులో అతనిపై కేసు నమోదయింది అన్నారు. గౌతమ్ ఆదానీతో పాటు ఏడు మంది పై కేసులు పెట్టినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదన్నారు. సోలార్ ఒప్పందంపై 25 సంవత్సరాలు చేసుకొని ఒక లక్ష పదివేల కోట్ల అదనపు విద్యుత్ భారం ప్రజలపై పడిందన్నారు. సోలార్ ఉత్పత్తి రాజస్థాన్లో చేయడం వల్ల రాజస్థాన్ ప్రభుత్వానికి కోట్లాది రూపాయల పన్నులు, 14,000 మంది ఉద్యోగాలు, ఇక్కడ రైతులకు 30 సంవత్సరాల భూమి లీజు వస్తోందన్నారు.

ఆ ప్రయోజనాలు అన్ని మన ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేసే దిశగా ఆలోచించడం లేదన్నారు. ఆదానికి భూ కేటాయింపు రద్దు చేసి అగ్రి మెంట్ కూడా రద్దు చేసుకోవాలన్నారు. గన్నవరం పోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి దక్కాల్సిన ప్రాజెక్టు పూర్తిగా ఆదానికి కట్టిపట్టడం జరిగిందన్నారు జరిగిందన్నారు. కృష్ణపట్నం పోర్టు,గిరిజన ప్రాంతాలు ఆదానికి కట్ట బెడుతుంటే చూసి ఊరుకోవడం తప్ప చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రజలు మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించినప్పుడు ఆదానికి ఊడిగం చేయడానికి ప్రభుత్వాలు ఉండేదన్నారు.

ఫారెన్ కర్ట్ ప్రాసెసి యాక్ట్ 1977 అమెరికాలో చట్టం ఉందన్నారు. జెసి పర్యటనలో భాగంగా నరేంద్ర మోడీ అమెరికాకు పోకముందే, ట్రంప్ 1977 యాక్టును దాన్ని పూర్తిగా నియంత్రించారన్నారు. సమావేశంలో అనంత జిల్లా కార్యదర్శి సి.జాఫర్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి వేమయ్య, అనంత జిల్లా నగర సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య,, సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుళ్లూరులో క్యాన్సర్ ఆసుపత్రి

- హీరో బాలకృష్ణ



**హైదరాబాద్:** బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిని మరింత విస్తరించనున్నామని ఆస్పత్రి ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని క్యాన్సర్ ఆస్పత్రిలో ఆంకాలజీ యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. ఇవాళ పీడియాట్రిక్ వార్డు, పీడియాట్రిక్ ఐసీయూను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. క్యాన్సర్ బాధితులు మనోధైర్యంతో ఉంటే కచ్చితంగా కోలుకుంటా రని పేర్కొన్నారు. విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని తుళ్లూరులో మరో 8 నెలల్లో ఆస్పత్రిని ప్రారంభిస్తామని బాలకృష్ణ తెలిపారు. పీడియాట్రిక్ వార్డు, ఐసీ యూను ప్రారంభించడం సంతోషంగా ఉందని బాలకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. క్యాన్సర్‌తో ఎంతో మంది బాధపడుతున్నారు. ఇప్పటివరకు 200 మంది చిన్నారులకు బోన్ మార్పిడి చేశామని, ఆర్థిక స్థోమత లేని వారికి వైద్యం అందిం చడమే మా బసవతారకం ఆస్పత్రి లక్ష్యమని, బాలకృష్ణ తెలిపారు.

# టీడీపీ సెంట్రల్ ఆఫీసులో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి



**మంగళగిరి:** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని శనివారం ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. గిరిజనుల మేలు కోసం ఆయన చేసిన ఉద్యమాలు ఆదర్శనీయమన్నారు. ఆయన బోధనలు కామ్ కరో, ద్యాన్ కరో, ధర్మ కరో అనే సూక్తులు అందరికి అనుసరనీయమన్నారు. గిరిజనులను మేలుకొలిపి హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా ఆయన్ను ఆరాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, టీడీపీ కేంద్ర కార్యాలయ రిసెప్షన్ సభ్యులు పర్చూరి కృష్ణ, హాజీ హషన్ భాష టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

5

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 16, ఫిబ్రవరి 2025


## నాలుగేళ్ళ కిందటే ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు ఉయ్యాలవాడ పేరు

- 2021లోనే అధికారిక ఉత్తర్వులిచ్చిన వైయస్ జగన్ ప్రభుత్వం
- ఇప్పటికే ఉయ్యాలవాడ పేరుతో ఉన్న ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్‌కు మరోసారి పేరు పెడతారా?
- చంద్రబాబు స్క్రిప్ట్ ప్రకారమే రెడ్డిసంఘం వినతిపత్రం
- వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి




**తాడేపల్లి:** కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయానికి నాలుగేళ్ల క్రితమే నాటి సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం అధికారికంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టారని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ విషయం కూడా తెలుసు కోకుండా సీఎం చంద్రబాబు ఈ అంశంపై మాజీ సీఎం వైయస్ జగన్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు రెడ్డిసంఘం ప్రతినిధుల పేరుతో కొందరిని పిలిపించుకుని వారితో ఒక వినతిపత్రం తీసుకున్నారు. సదరు సంఘం ప్రతినిధులు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్‌కు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని, గతంలో ఈ మేరకు సీఎంగా పనిచేసిన వైయస్ జగన్ హామీ ఇచ్చి విస్మరించారంటూ చంద్రబాబుకు విన్నవించుకున్నారు. వెంటనే చంద్రబాబు చాలా అన్యాయం జరిగింది, ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్‌కు ఉయ్యాలవాడ పేరును పెడతానంటూ హామీ ఇచ్చేశారు. గతంలోనే వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం ఈ ఎయిర్ పోర్ట్ కు ఉయ్యాలవాడ పేరును ప్రకటించడంతో పాటు, అధికారికంగా ఉత్తర్వులు జారీ జారీ చేసింది.



## పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత

- గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి
- జిల్లాలో 15 వేల ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం
- చెత్తపై పన్ను వేసిన వైసీపీని ప్రజలు చెత్తలో కలిపారు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**కొండపి:** పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత అని గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా కొండపి మండలంలోని జాళ్లపాలెం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన పాల్గొన్నారు.

ముందుగా స్థానికులు, విద్యార్థులతో కలిసి నిర్వహించిన అవగాహన ర్యాలీలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయంగా చీపురు పట్టి మంత్రి, కలెక్టర్ పరిసరాలు శుభ్రం చేశారు. అనంతరం ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.... గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. చెత్త పై పన్ను వేసిన వైసిపిని ప్రజలు చెత్తలో కలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రజలందరూ ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ దిశగా ప్రజల్లో అవగాహన పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ఇంకుడుగుంతల నిర్మాణానికి కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు.

## క్రిస్టియన్, ముస్లిం సంస్థల్లోనూ హిందువులకు ఉద్యోగాలివ్వాలని రోడ్డెక్కే ధైర్యం ఉందా?

- తిరుమలలో అనుమతస్తులకు ఉద్యోగాలు ఇవ్వాలని కాంగ్రెస్ ఆందోళన చేయడం సిగ్గుచేటు!
- ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి



**విజయవాడ:** టీటీడీలో క్రైస్తవుల్ని కొనసాగించాలని రోడ్డెక్కి తిరుపతిలో నేడు ధర్నాలు కూడా చేస్తున్నారు కాంగ్రెస్ నేత చింతామోహన్ . షర్మిల నేతృత్వంలో నడుస్తున్న ఏపీ కాంగ్రెస్ నుంచి ఇంత కంటే గొప్ప స్పందనను ఊహించలేము. మనది సెక్యులర్ దేశమే. సెక్యులర్ దేశం అంటే ఎవరి మతాన్ని వాళ్లు గౌరవించుకోవడం. అంతే కానీ హిందూ ధర్మం , విశ్వాసాన్ని పాటించని , పవిత్రమైన ప్రసాదం సైతం తాకని క్రైస్తవులకు ఆలయాల్లో ఉద్యోగాలిచ్చి పోషించడం కాదు.

మత మార్పిడి చేయడానికి తప్ప, మరో హిందువును క్రైస్తవ సంస్థల ప్రాంగణాల్లోకి రానిస్తారా? అంత ఎందుకు.. విదేశీ నిధులతో ఎన్నో సంస్థలు నడుస్తున్నాయి..వాటిలో ఒక్క హిందువుకైనా మత మార్పిడి చేయకుండా ఉద్యోగం ఇచ్చారా? ముస్లిం మత సంస్థల్లో ఇతర మతస్తులకు ఉద్యోగం ఇవ్వడం ఎక్కడైనా ఉందా? వారికి వర్తించని సెక్యూలరిజం ఒక్క హిందూ ఆలయాలకే వర్తింప చేయాలని కాంగ్రెస్ ఎందుకు అంటున్నారు? హిందూ దేవుళ్లను ఆరాధించనప్పుడు ఆయా దేవుడి సన్నిధిలో పని చేయడం, ఆ దేవుడికి సేవ చేయడాన్ని ఎలా స్వాగతిస్తారు ? ఆ పేరుతో తమ మత ప్రచారాన్ని కొండపై చేస్తూ తిరుమలను ఎప్పటికప్పుడు అపవిత్రం చేయడానికి ప్రయత్నించే వారికి చోటు ఇవ్వడమే సెక్యూలరిజమా ?

కాంగ్రెస్ పార్టీ అంటేపై నుంచి కింది స్థాయి వరకూ నాయకత్వం క్రిస్టియన్లతో నిండిపోయి ఉంటుంది. అదేమీ తప్పు కాదు. మీ పార్టీ మీ ఇష్టం. కానీ మీ నాయకుల మెప్పు కొరకు హిందూ మతంపై దాడి చేయాలనుకోవడంమే ప్రమాదకరం. ఇప్పుడు తిరుమల విషయంలో క్రైస్తవులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేస్తున్నట్లుగానే.. క్రిస్టియన్, ముస్లిం సంస్థల్లోనూ హిందువులకు ఉద్యోగాలివ్వాలని రోడ్డెక్కే ధైర్యం ఉందా?

## చెత్త నుండి సంపద తయారు చేయడంలో అందరూ సహకరించాలి

- తడి, పొడి చెత్త వేరు చేసే ప్రక్రియ ఇంటి వద్దే జరగాలి
- చీఫ్ సెక్రెటరీ కె. విజయానంద్

**విజయవాడ:** ఇంటి వద్దనే, వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెరిగేలా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ వారికి వివరించారు.. శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆధ్వర్యంలో, 63వ డివిజన్ లో ఉన్న రాజీవ్ నగర్ ఆయుర్వేద హాస్పిటల్ లో నిర్వహించిన, స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు.



ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ ను, పక్కా ప్రణాళికతో సిద్ధం చేయాలని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల తమ బాధ్యతను నిర్వహించాలన్నారు. ఇంటి వద్దనే వ్యర్థాలను వేరు చేసి చెత్త నుండి సంపదను సృష్టించాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు చేసి వాటిని రీసైకిల్ చేసే విధంగా అందరూ సహాయ పడాలని, అందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.








## న్యాయ విచారణలో డిజిటల్ ఎవిడెన్స్ పాత్ర కీలకం

- పోలీస్, లాయర్ వృత్తి ద్వారా సమాజానికి ఎంతో మేలు చేయొచ్చు
- ముఖ్యమంత్రి చంద్రబాబు చిన్న విషయాలను కూడా నిశితంగా పరిశీలిస్తారు
- నేరాల నియంత్రణలో నూతన సాంకేతికతను వినియోగించాలి
- ఆధారాలు పోలీసులిస్తే, శిక్షపడేలా చేయాల్సింది పబ్లిక్ ప్రాసిక్యూటర్లే
- టెక్నాలజీతో ట్రాఫిక్ తగ్గించడం సులభం- విజయవాడలో అమలు
- పీపీలుగా 50 శాతం కంటే ఎక్కువ మంది మహిళలు ఉన్నారు
- రాష్ట్ర హెూం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ:** నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను నియంత్రించడంతోపాటు ఆన్ లైన్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హెూం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. విజయవాడ జీఆర్టీ హెూటల్లో ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో డిజిటల్ ఎవిడెన్స్ ప్రాముఖ్యత పై జరిగిన రాష్ట్రస్థాయి వర్క్ షాప్ కి హెూం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ నమోదైన నాటి నుంచి లీగల్ వ్యవస్థ పోలీసులకు కేసు పురోభివృద్ధి లో సహకరించాలన్నారు. సమాజానికి ధైర్యమిచ్చే వారు పోలీసులైతే, ప్రజలకు ధైర్యం చెప్పి న్యాయం చేసేవారు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అని అన్నారు. మారుతున్న కాలంలో న్యాయ విచారణలో డిజిటల్ ఎవిడెన్స్ పాత్ర చాలా కీలకంగా మారిందన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (పీపీ) అందరినీ ఒక చోట చేర్చి ఇలాంటి మంచి సదస్సు నిర్వహించడం చాలా సంతోషదాయకమని, వర్క్ షాఫ్ లో 50 శాతం కంటే ఎక్కువ మంది మహిళలు ఉండడం శుభ పరిణామమన్నారు.

న్యాయవిచారణను వేగంగా పూర్తి చేసేందుకు ఇవాళ తొలి అడుగు పడిందన్నారు. పోలీస్, లాయర్ ల వృత్తిలోకి మీ లాంటి వారు రావడం గొప్ప విషయం అన్నారు. నేరస్థులను పట్టుకోవడానికి అందరం కలిసి సాంకేతికంగా చాలా అప్ గ్రేడ్ అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆన్ లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కలిగించడం చాలా ముఖ్యమైన విషయం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిన్న, చిన్న విషయాలను కూడా నిశితంగా పరిశీలిస్తారన్నారు.

ఏదైనా నేరానికి సంబంధించి ఆధారాలిచ్చేది పోలీసులు అయితే వారికి శిక్షపడేలా చేయాల్సింది పీపీ లు అన్నారు. పోలీసులు, పీపీ లు కలిసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుదామన్నారు. ఇప్పటి నేరాలను చూస్తే దొంగలు ఇప్పుడు చాలా తెలివిమీరి పోయారని తెలుస్తుందని, ఎంతటి తెలివిగలవారైనా ఎక్కడో ఒక చోట ఆధారం వదలి వెళ్లతారన్నారు. నేరస్థులను పట్టుకోవడానికి మనం చాలా అప్ గ్రేడ్ అవ్వాలన్నారు.

పోలీస్, న్యాయ వ్యవస్థ లు సమన్వయంతో చాలా కేసులను అనుకున్న సమయంలోనే ఛేధించొచ్చు అన్నారు. ఛార్జ్ షీట్, ఎఫ్ఐఆర్ నమోదైన నాటి నుంచి లీగల్ వ్యవస్థ పోలీసులకు సహకరించాలన్నారు. ఎంతటివారైనా కోర్టుకు వస్తే చేతులు కట్టుకుని నిల్చునేంతటి గౌరవం మన న్యాయ వ్యవస్థకుందని, అదేవిధంగా పోలీసులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు కూడా ప్రజలు ఆ విధంగా గౌరవించే విధంగా మనం చేయాల్సి ఉందన్నారు. ఉయ్యాల్లో ఉన్న పసిపాపల మీద కూడా అత్యాచారాలు జరుగుతుండడం చాలా దిగ్భ్రాంతికరమన్నారు.



నేరస్థుడు దొరికినా, నేరం అంగీకరించినా శిక్ష అమలు చేసే దాకా పడే కష్టం మామూలుదికాదన్నారు. నేరస్థుడు దొరికినా చట్ట ప్రకారమే శిక్షించాల్సి రావడం వల్ల కేసు పూర్తయ్యేదాకా ప్రతి విషయం కీలకమేనన్నారు. విజయనగరం జిల్లాలో రెండు కేసుల్లో నిందితులకు 6 నెలల్లోపే శిక్ష పడే విధంగా మన వాళ్లు పనిచేసారన్నారు. న్యాయవ్యవస్థకు అవసరమైన వనరులు, వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. బడ్జెట్ కూర్పు సమావేశాల్లో కూర్చుని సమాజానికి మంచి చేసే ప్రతిపాదనలివ్వడం మరచిపోలేనన్నారు. దొంగతనాలు, నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరం అన్నారు. విజయవాడ నగరంలో ప్రోటోకాల్ లేకుండా ట్రాఫిక్ లో ప్రయాణించి ప్రజల కష్టాలను తెలుసుకునే ప్రయత్నం చేశానన్నారు. విజయవాడ నగరంలో అస్ట్రామ్ (ASTraM) సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గించడం సులభంగా చేస్తున్నారన్నారు. సస్టైనబుల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ కోసం యాక్షన్ చేయదగిన ఇంటెలిజెన్స్‌గా నిర్వచించబడిన ఆస్ట్రామ్, డ్రోన్‌లను ఉపయోగిస్తుందన్నారు. అనంతపురంలో ప్రియుడు ప్రియురాలి నంబర్ ని బ్లాక్ చేశాడని ఎస్పీకి ఫిర్యాదు చేశారన్నారు. ఈ విధంగా కూడా పోలీసులు సేవలు అందిస్తున్నారన్నారు. ఏ కష్టం కలిగినా కాపాడేది పోలీసులే అన్న ప్రజల అభిప్రాయాలను అర్థం చేసుకోవాలన్నారు.

రాష్ట్రంలో ఫాస్ట్ ట్రాక్, ప్రత్యేక కోర్టులు, పోస్కో కోర్టులు ఎన్నో ఉన్నాయన్నారు. తొందరగా న్యాయం చేయడమే అసలైన న్యాయం అని అన్నారు. బాధితులకు అండగా నిలవడానికి మనమందరం ఏకమవుదామని పిలుపునిచ్చారు. చిన్న చిన్న ఇబ్బందులతో చేయాల్సిన మంచి పని చేయకుండా ఎవరూ అక్కడే ఆగిపోకూడదన్నారు. పీపీలది వృత్తి కాదు సామాజిక బాధ్యత అని గుర్తించాలన్నారు. జీవితంలో ఏదో కోల్పోయి మీదరికి చేరిన వారిని అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత పీపీ లపై ఉందన్నారు. సమాజ గౌరవం, ప్రభుత్వ ప్రతిష్ఠను కాపాడే దిశగా పీపీ లు ముందుకెళ్లాలన్నారు. నేరం జరిగిన తరువాత బెయిల్ రాకముందే శిక్షపడే స్థాయిలో పని చేయాలన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకుసాగుదామని మంత్రి వంగలపూడి అనిత పిలుపినిచ్చారు.

విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర్ బాబు మాట్లాడుతూ ఇంట్లో టివి, ఫ్రిజ్ ఉన్నట్టు, సిసి టీవీ కూడా ఉండాలన్నారు. డ్రోన్ సహాయం తో విజయవాడలో ట్రాఫిక్ జామ్ పై దృష్టి పెట్టామన్నారు. ట్రాఫిక్ కంట్రోల్ కు డిజిటల్ టెక్నాలజీ వాడుతున్నామన్నారు. ప్రజలకు ఏదైనా కష్టం వస్తే పోలీసులు గుర్తొస్తున్నారని, అంతవరకు సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు అర్థమయ్యే భాష లో ప్రాసిక్యూటర్లు కూడా మాట్లాడితే కేసు ఏంటి అనేది అర్థం అవుతుందన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసులు కలిసి పనిచేస్తే తప్పకుండా ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. న్యాయ వ్యవస్థకు పోలీసుల సహకారం తప్పకుండా ఉంటుందన్నారు.

డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో సాంకేతికత ఉపయోగపడుతుందన్నారు. మొదటి సారి పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో ఇలాంటి మంచి కార్యక్రమం జరుగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సాంకేతికత విషయంలో విజయవాడ పోలీసులు చాలా ముందు ఉన్నారన్నారు.

ఈగల్ (ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్) సంస్థ డైరెక్టర్ ఆకే రవికృష్ణ, ఐపీఎస్, మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల కట్టడికి అందరం కలిసి అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. నార్కోటిక్స్ కు సంబంధించి కేంద్ర, రాష్ట్ర విభాలన్నింతోపాటు పీపీల సహకారం ఎంతో అవసరం అన్నారు. అనంతర సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

ఉదయం వర్క్ షాపు సెషన్ లో డిజిటల్ ఎవిడెన్స్ పై ఏపీఎఫ్ఎస్ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ కె. లక్ష్మీ నరసింహ స్వామి అనేక విషయాలపై కూలంకుషంగా వివరించారు. సాంకేతికతలో పురోగతి మరియు సైబర్ నేరాల దర్యాప్తుపై ప్రభావం అనే అంశంపై ఏపీ హైకోర్టు అడ్వకేటు ఏ. మిథున్ కుమార్ వర్క్ షాపులో వివరించారు.

## దయాకర్.. కాంగ్రెస్‌పై మాట్లాడితే ఖబడ్దార్!

- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ హెచ్చరిక

**హైదరాబాద్:** ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య యుతంగా పూర్తి మెజారిటీ ఎమ్మెల్యేలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోతుందని దయాకర్ రావు మాట్లాడడం ఆయన అధికార దాహానికి నిదర్శన్నారు.

ఆదరించి అందలం ఎక్కించిన తల్లి లాంటి టిడిపి పార్టీని మోసం చేసి తమ కులబంధువులైన ఆనాటి టిఆర్ఎస్ పార్టీ ఎల్పిలో టిడిపి ఎమ్మెల్యేలను విలీనం చేసింది వాస్తవం కాదా ? మోసం కుట్రలు ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేయడంలో దయాకర్ రావు దిట్ట కాబట్టి ఆయన కదలికలపై మాకు అనుమానం ఉందని, ఇట్టి విషయంలో సమగ్ర విచారణ జరపాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డిజిపి ని కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజల అభిమానం చూరగోరుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరాధారమైన ఆరోపణలు, బదనాం చేయాలని చూస్తే సహించేది లేదంటూ హెచ్చరిస్తూ ఖబర్దార్ దయాకర్ రావు అన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ఎమ్మెల్యేల జోలికి వస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని ద హెచ్చరిస్తున్నామని, తెలుగుదేశం పార్టీలో అన్ని పదవులు అనుభవించి డబ్బులు పదవులకు కక్కుర్తి పడి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ని మోసం చేసిన దయాకర్ రావుది నేర చరిత్ర అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే నైతిక హక్కు లేదని తెలియజేస్తున్నమనీ, తెలంగాణ రాజకీయాల్లో నమ్మకద్రోహానికి ఎర్రబెల్లి దయాకర్ రావు వారసుడనీ, బండి సుధాకర్ గౌడ్ టిపిసిసి అధికార ప్రతినిధి తెలిపారు.

## రేవంత్ వ్యాఖ్యలు దేశంలోని బీసీలను అవమానించడమే

- ఇందుకు ఆయన క్షమాపణలు చెప్పాలి
- ప్రధాన మంత్రి పదవిని బీసీ చేపడితే ఓర్వలేకపోతున్నారు
- 3 ప్రశ్నలతో ఇంటింటికి సర్వే చేయాలి
- బీసీ సంఘాల ప్రతినిధులతో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్:** ఒక బీసీ ప్రధానమంత్రి రాణిస్తుంటే అగ్రవర్ణాల్లోని కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యున్నత ప్రధాన మంత్రి పదవిని బీసీ చేపడితే ఓర్వలేకపోతున్నారన్నారు. నరేంద్ర మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రిపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆర్.కృష్ణయ్య అన్నారు.



బీసీ సమస్యలను పక్కదారి పట్టించేందుకు రేవంత్ రెడ్డి కొత్త ఎత్తుగడ వేశారని బీసీ కుల గణన తప్పులతడకగా సాగిందని, ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకే నరేంద్ర మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. మోదీ బీసీ కాదనడానికి ఆధారాలు లేకపోయినప్పటికీ ఆ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దేశంలోని బీసీలను అవమానించడమే అన్నారు. ఇందుకు ఆయన క్షమాపణలు చెప్పాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ కమిషన్‌కు మోదీ రాజ్యాంగ బద్ధత కల్పించారని, విస్తృత అధికారాలు ఇచ్చారని, దేశంలో బీసీలకు రక్షణ కల్పించడానికి మోదీ చర్యలు చేపట్టారని ఆయన అన్నారు.

బీసీలపై చిత్తశుద్ధి ఉంటే రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఇదివరకు సర్వేలో ప్రభుత్వం ఎన్నో ప్రశ్నలు అడిగిందని, అవన్నీ కాకుండా 3 ప్రశ్నలతో ఇంటింటికి సర్వే చేయాలని ఆర్.కృష్ణయ్య సూచించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 16, ఫిబ్రవరి 2025 ||




# పాపభీతి, దైవ చింతన ఉంటే ఇబ్బందులుండవ్

● జీవీ ఆంజనేయులు



**వినుకొండ, మహానాడు:** చేసిన మంచి, చెడు కర్మరూపంలో తిరిగి వస్తుంటాయని, మాట, చేతలను అదుపులో ఉంచుకోవడానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం మరొకటి లేదని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎప్పుడు, ఎక్కడ చేసిన వాటికి అప్పుడు, అక్కడే అనుభవించాల్సి వస్తుందని గుర్తు పెట్టుకోవడం, పాపభీతి, దైవ చింతన ఉంటే జీవితంలో ఇబ్బందులు తప్పుతాయన్నారు. స్థానిక శ్రీనివాస నగర్‌లో శ్రీ పరివార దేవతాసహిత గంగా, గౌరీ, సమేత కైలాశేశ్వర స్వామి, కాల భైరవ, వినాయకుడు, అయ్యప్పస్వామి, కుమార స్వామి అభయాంజనేయస్వామి వార్ల జీవ ధ్వజ స్థర ప్రతిష్ఠ మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంజనేయులు మాట్లాడుతూ భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా ఉంటుందని అన్నారు. ప్రతిఒక్కరిలో దేవుడి పట్ల భక్తి, చెడుపట్ల భయం ఉండడం అవసరమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తలపెట్టిన అభివృద్ధి యజ్ఞానికి అందరి దేవుళ్ల ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయన్నారు. జరుగుతున్న మంచిని అడ్డుకోవాలని చూస్తున్న దుష్టశక్తుల అడ్రెస్‌లు త్వరలోనే పూర్తిగా గల్లంతు కావడం ఖాయమని జీవీ ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ బిడ్డలను తిరుమల నుంచి దింపే అధికారం సుప్రీం కోర్టుకూ లేదు

- 4500 మంది కార్మికులను కొండ నుంచి దించే దమ్ముందా?
- కొండ నుంచి కార్మికులను దించితే, నారావారిపల్లి నుంచి తేగలవా?
- కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్
- టిటిడి పరిపాలన భవనం వద్ద ధర్నా

**తిరుపతి:** కొంతమంది వ్యక్తులు ఈ మధ్య కాలంలో అన్యమతం... అన్యమతం...అంటూ మాట్లాడుతున్నారు. మన దేశం సెక్యులర్ దేశం. సెక్యులర్ విధానానికి భారతదేశం కట్టుబడి ఉంది. కొండపై పనిచేసే క్రైస్తవులను కిందకు దించుతామని అంటున్నారు. దీన్ని నేను ఖండిస్తున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్నది పొరపాటు చర్య. క్రైస్తవ బిడ్డలను కొండ నుంచి దింపే అధికారం, భారత రాజ్యాంగం ప్రకారం సుప్రీం కోర్టు ధర్మాసనాన్ని కూడా లేదు.

5000 మంది తిరుమలలో మా వాళ్లు దళితులు టాయిలెట్లు కడుగుతున్నారు. రోడ్లు చిమ్ముతున్నారు. వీళ్లల్లో 90% దళితులే. ప్రతి ఆదివారం 4,500 మంది చర్చికి వెళ్తారు. అన్య మతం పేరుతో 4500 మంది పారిశుద్ధ్య కార్మికులను, కొండ నుంచి దింపే దమ్ము ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందా? అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. కొండ నుంచి కార్మికులను దించితే, నారావారిపల్లి నుంచి తేగలవా? అని నేనడుగుతున్నాను. టిటిడి ఈవో శ్యామలరావు మీరు చేస్తున్నది తప్పు. దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

సనాతన ధర్మం గురించి ఇటీవల మాట్లాడుతున్నారు. సనాతన ధర్మం అంటే ఏమిటో చాలామందికి తెలియదు. ఒక హరిజనుడు ఆలయ ప్రవేశం చేశాడని, అతన్ని జైల్లో పెట్టారు. రాజగోపాల్ ఆచారి ద్వారా విషయం తెలుసుకున్న మహాత్మా గాంధీ తిరుచానూరుకు వచ్చారు. వందేళ్ళ క్రితం తిరుచానూరు ఆలయం ముందు మహాత్మా గాంధీ దీక్ష చేశారు. 33 మంది ఆ నాటి హరిజనులు, నేటి దళితులకు ఆలయ ప్రవేశం కల్పించారు. అది సనాతన ధర్మమంటే. అప్పటి హరిజనులు, నేటి దళితులకు ఆలయ ప్రవేశం కల్పించిన ఘనత మహాత్మా గాంధీ, కాంగ్రెస్ పార్టీకే దక్కింది. మూడు మతాలకు చెందిన పెద్ద సంస్థలకు నేను సాయం చేశాను. స్విమ్స్ ఆసుపత్రిని నిలబెట్టింది నేను. అలాగే వేలూరు సియంసి మెయిన్ బ్రాంచ్ కు 825 పీజీ సీట్లు ఇప్పించాను. చిత్తూరు దగ్గర సియంసి ఆసుపత్రికి సహాయపడ్డాను. కడపలో ఫాతిమా మెడికల్ కాలేజీ ఏర్పాటుకు, రాజశేఖర్ రెడ్డికి చేతకాక, నన్ను అడిగాడు. నేను జోక్యం చేసుకుని, అనుమతులు ఇప్పించి, కడపలో ఫాతిమా మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయించాను. టిటిడిలో మా సోదరులు, సోదరీమణులు దాదాపు పదివేల మంది శాశ్వత ఉద్యోగస్తులు పనిచేస్తున్నారు. సొంత ఇండ్లు లేక బాడుగ ఇండ్లలో ఉంటున్నారు. టీటీడీ అర్చకులు, టిటిడిలో పని చేసే శాశ్వత ఉద్యోగులకు ఒక్కొక్కరికి 5 సెంట్లు అలిపిరి నుంచి పేరూరు వరకు ఉన్న 400 ఎకరాలు టీటీడీ భూముల్లో ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, రవి, తేజోవతి, రావణ్, ముని శోభ, వెంకటేష్ గౌడ్, భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.





## గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్

● మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:** గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్.. సమాజ శ్రేయస్సు కోసం చూపించిన ఆన మార్గం ఆదర్శనీయం. తన పాటలు, రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మిక వేత్త సేవాలాల్ మహరాజ్. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ సేవల్లో మీరూ భాగస్వామ్యం కండి

● దాతలకు మంత్రి లోకేష్ పిలుపు




**అమరావతి, మహానాడు:** ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు ఆలోచన, భువనేశ్వరి ఆచరణే ఎన్టీఆర్ ట్రస్ట్. 1997లో ఒక్క అడుగుతో ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రయాణం ప్రారంభమైంది. 28 ఏళ్ల ప్రస్థానంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ గురించి తెలియని వారు ఉండరు. విద్య, వైద్యం, స్వయం ఉపాధి, సురక్షిత తాగునీరు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తెలుగు ప్రజల మనస్సు గెలుచుకుంది ఎన్టీఆర్ ట్రస్ట్. ప్రకృతి వైపరీత్యాలు వస్తే ప్రజల్ని అందరి కంటే ముందుగా భరోసా ఇచ్చేది, సాయం అందించేది ఎన్టీఆర్ ట్రస్ట్. స్త్రీ శక్తితో మహిళలు సొంత కాళ్లపై నిలబడే శక్తిని ఇచ్చింది ఎన్టీఆర్ ట్రస్ట్. ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాల్లో మీరు కూడా భాగస్వామ్యం అవ్వండి అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర లీగల్ అధ్యక్షునిగా లంకి శెట్టి నియామకం



**విజయవాడ, మహానాడు:** జాతీయ కాపు సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షునిగా మచిలీపట్నం కు చెందిన ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీని, విజయవాడ బార్ అసోసియేషన్ చెందిన మరో సీనియర్ న్యాయవాది బత్తిన హరి రామ్ ని రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమిస్తూ జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకుడు, అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణ నాయుడు శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కృష్ణా జిల్లా అధ్యక్షుడు జి. నాగరాజు లంకిశెట్టి నియామక ఉత్తర్వులను శనివారం మచిలీపట్నంలో అందజేశారు.

ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కాపు సామాజిక వర్గంలో పేద మధ్యతరగతి కుటుంబాల నిరుద్యోగ అభ్యున్నతి కోసం కృషి చేస్తానని తెలి పారు. చట్ట ప్రకారం కాపు సామాజిక వర్గానికి రావాల్సిన రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తామన్నారు. లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు మురళీకృష్ణ కు లంకిశెట్టి ధన్యవాదాలు తెలిపారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవం

**నరసరావుపేట, మహానాడు:** ఏపీ గిరిజన సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవం శనివారం ప్రకాష్ నగర్ షాదిఖానా లో జరిగింది. ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా ఎంపీ



లావు శ్రీ కృష్ణ దేవరాయలు, నరసరావుపేట శాసన సభ్యుడు చదలవాడ అరవిందబాబు, గిరిజన రాష్ట్ర అధ్యక్షుడు బి.శ్రీను నాయక్, ఉపాధ్యక్షుడు వి.కోటా నాయక్, కపిలవాయి విజయకుమార్, నాగసరపు గుప్తా, ప్రముఖులు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, మహారాజ్‌కు ఘన నివాళులర్పించారు.

## సంత్ సేవాలాల్ స్ఫూర్తితో గిరిజన అభివృద్ధి

● టీడీపీ ఆఫీసులో ఘనంగా జయంతి



**వినుకొండ, మహానాడు:** సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తిని నిలబెట్టేలా కూటమి ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తోందని వినుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ నాయకుడు హనుమా నాయక్, విష్ణు నాయక్ అన్నారు. రాష్ట్రస్థాయిలో సీఎం చంద్రబాబు, వినుకొండలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తండాలు అంతటా సిమెంట్ రోడ్లు, సంక్షేమ పథకాలతో అభివృద్ధికి పాటుపడుతున్నా రన్నారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుక ను శనివారం ఇక్కటి పార్టీ ఆఫీసులో ఘనంగా జరిగింది. సేవావాల్ చిత్రపటానికి నాయకులు పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మారు మాట్లాడారు. గిరిజనులకు చేసిన మేలు కారణంగానే తామందరికీ సంత్ సేవాలాల్ దేవుడిగా నిలిచా రన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ సురేష్, బొల్లాపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక్, పట్టణ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్, సీనియర్ మేనేజర్ రమణారావు, పెమ్మసాని నాగేశ్వరరావు, మస్తాన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళలతో కలిసి ఎంపీ డీకే అరుణ నృత్యం

- మహబూబ్ నగర్ క్లాక్ టవర్ చౌరస్తాలో ఎస్టీమోర్చా ఆధ్వర్యంలో సంత్‌సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలు
- గిరిజన సంఘాల నేతలతో కలిసి సేవాలాల్ చిత్రపటానికి పూలమాలు వేసి ప్రత్యేక పూజలు
- ఎంపీ డీకే అరుణను ఘన స్వాగతం పలికిన బంజారాలు
- వేడుకల్లో భాగంగా బంజారా మహిళలతో కలిసి.. సంప్రదాయ నృత్యాలు చేసి ఎంపీ డీకే అరుణ
- వేడుకల్లో స్పెషల్ ఎట్రాక్షన్ గా ఎంపీ డీకే. అరుణ స్టెప్పులు

**మహబూబ్ నగర్:** గిరిజనులు బంజారాల చిరకాల వాంఛ నెరవేర్చే బాధ్యత బీజేపీదే అని మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణ భరోసాని చ్చారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల్లో భాగంగా శనివారం మహబూబ్ నగర్ ఎస్టీమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

**సంప్రదాయ నృత్యాలు :** సంత్ సేవాలాల్ వేడుకల్లో భాగంగా పాలమూరులో ఎంపీ డీకే అరుణ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచారు.




వేడుకల్లో పాల్గొన్న ఆమె.. స్థానిక బంజారా మహిళలు, యువతులతో కలిసి సంప్రదాయ నృత్యాలు చేశారు. బంజారాల డీజే పాటకు అనుగుణంగా గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేశారు. నూతన ఉత్సాహాన్ని నింపారు.

### బంజారాల తరపున కేంద్రం ప్రభుత్వ పెద్దలను కలుస్తా: డీకే అరుణ

గిరిజన అభ్యున్నతి సంత్ సేవాలలాల్ మహారాజ్ చేసిన కృషి మరువ లేనిది.ఆధ్యాత్మికంగా, సామాజికంగా లంబాడీలు, బంజారాల బతుకుల్లో వెలుగులు నింపిన మహనీయుడు. అందుకే ఆ మహనీయుని చరిత్రను దేశవ్యాపంగా తెలిసేలా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని పార్లమెంటులో ప్రస్తావించాను. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలవడం జరిగింది. గిరిజనుల ఆరాధ్య దైవం, ఆదర్శప్రాయుడి చరిత్రను దేశ వ్యాప్తంగా అందరు తెలుసుకునేలా చేస్తాం. బీజేపీ ఎంపీలం అందరం మరోసారి బంజారాల తరపున కేంద్రం ప్రభుత్వ పెద్దలను కలుస్తాము.










# పాసు పుస్తకాల కోసం తిప్పుతున్న అనకాపల్లి రెవెన్యూ అధికారులు!

● వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్సీ దువ్వారపు, పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, తెలుగు యువత ఉపాధ్యక్షుడు రిష్వంత్

**మంగళగిరి, మహానాడు:** టీడీపీ కేంద్ర కార్యాలయంలో వివిధ సమస్యలతో వచ్చిన వినతి దారుల నుండి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, తెలుగు



యువత ఉపాధ్యక్షుడు రిష్వంత్ లు అర్జీలు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అధికార్లతో ఫోన్లలో మాట్లాడి అర్జీ దారుల సమస్యలను వివరించి వెనువెంటనే సమస్యలు పరిష్కారం అయ్యేలా చూశారు.

- నంద్యాల జిల్లా, గడివేముల మండలానికి చెందిన ఎం. మాలిక్ బాష విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని వైసీపీ నేతలు కబ్జా చేశారని వారిపై చర్యలు తీసుకొని భూమిని విడిపించి పేదలకు పంచాలని గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- అనకాపల్లి జిల్లా, రోలుగుంటకు చెందిన సత్యానారాయణ మూర్తి విజ్ఞప్తి చేస్తూ.. తన తల్లిద్వారా తనకు వారసత్వంగా వచ్చిన భూమికి మ్యూటేషన్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వమంటే మండల రెవెన్యూ అధికారులు తిప్పుకుంటున్నారని తమ సమస్యను పరిష్కరించాలని గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- కడప జిల్లా, గోపవరం మండలం మడకలవారిపల్లె గ్రామానికి చెందిన ఇండ్లా నాగేశ్వరమ్మ విజ్ఞప్తి చేస్తూ... దొంగ పట్టాలతో తాము సాగు చేసుకుంటున్న భూములను వైసీపీ నేతలు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని.. వైసీపీ డీలర్ బాబుపై చర్యలు తీసుకొని తమకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆమె విజ్ఞప్తి చేసింది.
- కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం కొత్త వజ్రకూటం గ్రామానికి చెందిన పిల్ల దేవానందం విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రి మరణాంతరం వారసత్వంగా తనకు వచ్చిన భూమిని తనకు తెలియకుండా వేరే వ్యక్తుల పేరుతో అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిందని దీనిపై విచారించి చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.
- తమ స్థలంలో తాము ఇల్లు కట్టుకుంటుంటే వైసీపీ నాయకుడు కేతా శివనారాయణ తన పొలానికి దారి సమస్య వస్తుందని.. తమను ఇబ్బంది పెడుతున్నాడని ఇల్లు కట్టుకోకుండా అడ్డు పడుతున్నాడని.. అతనిపై అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని.. దయచేసి సమస్యను పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేసింది.
- ప్రభుత్వం తమకు మంజూరు చేసిన భూమిని ఆక్రమించుకొని కబ్జాదారులు తమపైనే దౌర్జన్యం చేస్తున్నారని.. దయ చేసి తమ భూమిని కబ్జా నుండి విడిపించి తమకు న్యాయం చేయాలని గుంటూరు జిల్లా, తాడేపల్లికి చెందిన కొండెపోగు శాంతి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- పల్నాడు జిల్లా, నెకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందిన చెంచుకోటయ్య నాయక్ గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేస్తూ.. తనకు వారసత్వంగా వచ్చిన భూమికి హనుమంతు రెడ్డి మరికొందరు అక్రమ రికార్డులు సృష్టించి తమ భూమిని కాబ్జా చేశారని.. వారిపై చర్యలు తీసుకొని తన భూమిని కబ్జా నుండి విడిపించాలని గ్రీవెన్స్ లో విన్నవించుకున్నాడు.
- ఎన్టీఆర్ జిల్లా, విజయవాడకు చెందిన వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ ఆక్రమిత భూమిని గత ప్రభుత్వంలో ఫ్లాట్స్‌గా విభజించి తమకు అమ్మి తమను మోసం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.







జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 16, ఫిబ్రవరి 2025 ||



## అంతటా స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ అవసరం!

- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

ఆత్మకూరు, మహానాడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమాన్ని నియోజకవర్గంలో జరుపుకుంటున్నాం... ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల్లో జరగాలనేది సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జనసేన, బీజేపీ, టీడీపీ మూడు పార్టీల కలయికతో తీసుకున్న ఈ నిర్ణయం దేశంలోను, రాష్ట్రంలోనూ ప్రకృతి ఎలాంటి విఘాతం లేకుండా ఈ కార్యక్రమం నిర్వహించాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం



కందుకూరులో జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని, మాట్లాడారు. పరిసరాలు, ఇల్లు శుభ్రంగా ఉంటే రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా ఉంటుందని ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంచి ఆలోచనలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని 175 నియోజకవర్గాల్లో చేయాలి. ఒక వారంతో కాకుండా ఇది ఒక స్ఫూర్తితో చేయాలి. అప్పుడే ప్రజలకు కూడా దీనిపై అవగాహన వస్తుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోగలిగితే బిడ్డలకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ఎటువంటి కాలుష్యం లేని ఆహారం, గాలి, మంచి నీటిని అందించగలుగుతామన్నారు.



## భర్త, మామను హెడ్ కానిస్టేబుల్ కిడ్నాప్ చేశారు...

- ఎస్పీకి బాధితురాలి ఫిర్యాదు

నరసరావుపేట, మహానాడు: దాచేపల్లి హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావుపై ఓ మహిళ శనివారం పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేసింది. పూర్ణచంద్రరావు అనే వ్యక్తి హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు వద్ద వడ్డీకి నగదు తీసుకున్నారు. 20 రోజుల వ్యవధిలోనే లక్ష రూపాయల నగదు చెల్లించారు. అయితే, వడ్డీ చెల్లించలేదని వేధింపులకు గురిచేస్తున్న క్రమంలో భయంతో నరసరావుపేటలోని బంధువులు ఇళ్ళల్లో ఉన్న పూర్ణచంద్రరావుని గత నెల 25న తన భర్తను, మామను ఇద్దరిని కిడ్నాప్ చేశారని ఆ ఫిర్యాదులో ఆమె పేర్కొంది. దాచేపల్లి పోలీసు స్టేషన్ లో పెట్టి వేధింపులకు గురిచేసి తన భర్తను, మామను హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు కిడ్నాప్ చేశారని భార్య మాధవి ఆరోపించారు. ఎలాగైనా తన భర్తను రక్షించాలని ఎస్పీని కోరింది.

## బస్సుల ఫిట్‌నెస్ తనిఖీ చేసుకోండి

- స్కూళ్ళ యాజమాన్యాలకు మంత్రి లోకేష్ సూచన

అమరావతి, మహానాడు: శ్రీకాకుళం జిల్లా, మందస మండలం ఉమాగిరి వద్ద ఓ స్కూల్ బస్సు చెరువులో బోల్తాపడి విద్యార్థులకు గాయాలైన ఘటన నన్ను ఆందోళనకు గురిచేసింది. బస్సుల ఫిట్ నెస్ విషయంలో ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించాను. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలి అని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ శనివారం ఒక ప్రకటనలో ఆదేశించారు.

## ఆలపాటి రాజకీయ అనుభవం ప్రజలకు మేలు

- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, మహానాడు: పట్టభద్రులు తమ ఓటుద్వారా రాష్ట్రరూపురేఖలు మార్చబోతున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు భారీ మెజారిటీ అందించాలని మాజీ మంత్రి, శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో శనివారం పలువార్డుల్లో



ఆలపాటి తరపున ఆయన ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 8, 9 వార్డుల్లో సచివాలయాలు, శారద జిల్లా పరిషత్ హైస్కూల్, కావూరు ఉన్నత పాఠశాల, పలు ప్రభుత్వ కార్యాలయాల్లోని ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాముఖ్యత తెలియచేస్తూ, బ్యాలెట్ నమూనాతో ఓటు వేసేవిధానాన్ని ప్రత్తిపాటి వివరించారు.

చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ఆలపాటికి భారీ మెజారిటీ రావాలని, అందుకోసం ప్రతి ఒక్క పట్టభద్రుడు బాధ్యతతో తన ఓటును వినియోగించుకోవాలని పుల్లారావు కోరారు. ఆలపాటి రాజకీయాలకు అతీతంగా ప్రజల్లో ఒకడిగా మెలిగే వ్యక్తని, కూటమి ప్రభుత్వం అన్నీ ఆలోచించాకే ఆయన్ని ఉమ్మడి కృష్ణా-గుంటూరు అభ్యర్థిగా ప్రకటించిందన్నారు. విద్యార్థి దశ నుంచే ఆలపాటి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాడని, ఆ అనుభవం ప్రజాసంక్షేమానికి అన్నివిధాల ఉపకరిస్తుందనే నమ్మకం తనకు ఉందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి, బీజేపీ, జనసేనా నాయకులు తోట రాజా రమేష్, జయరామీ రెడ్డి, షేక్ టీడీపీ కరిముల్లా నెల్లూరి సదా శివరావు, పఠాన్ సమధ్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయి బాబు, మద్దుమాల రవి, తదితరులు పాల్గొన్నారు.

## మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...

- పశు వైద్య విద్యార్థులకు మంత్రి లోకేష్ హామీ

విజయవాడ, మహానాడు: ఉపకార వేతనం పెంపును కోరుతూ సమ్మె చేస్తున్న శ్రీవెంకటేశ్వర వెటర్నరీ వర్సిటీ విద్యార్థులు గన్నవరం ఎయిర్ పోర్టు వెలుపల రాష్ట్ర విద్య, ఐటీ ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను తెలియ జేస్తూ... 13 ఏళ్ళు విశ్వవిద్యాలయ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అనేక మార్లు మా సమస్యలపై విన్నవించినా పరిష్కారం కాలేదు.



వెటర్నరీ యుజి ఇంటర్న్‌లు, పీజీ స్కాలర్‌లు, పీహెచ్‌డీ పరిశోధకులకు వైద్యకోర్సులతో సమానంగా స్టైఫండ్‌ను ఇవ్వాలని కోరారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రతి సంవత్సరం 15% చొప్పున స్టైఫండ్‌ను పెంచాలని విజ్ఞప్తి చేశారు. పశు సంవర్ధక మంత్రి అచ్చెన్నాయుడితో మాట్లాడి పశువైద్య విద్యార్థుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

## 'అన్నదాత సుఖీభవ'ను తక్షణం అమలు చేయండి

- కూటమి సర్కారుకు ఏపీసీసీ అధ్యక్షురాలు డిమాండ్

విజయవాడ, మహానాడు: లక్షల్లో అప్పులు, రోజుకో బలవన్మరణం. రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానం. ఇది రాష్ట్రంలో రైతుల దీనస్థితి. ప్రభుత్వాలు మారినా రైతుల తలరాతలు మాత్రం మారడం లేదు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదు.

రైతులను పట్టించుకొనే దిక్కు లేదు అని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో మహానేత వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు అన్నపూర్ణగా పేరొంది.. పంటల దిగుబడుల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలిపిన రైతులు.. నేడు గిట్టుబాటు లేక అల్లాడుతున్నారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే.. మిర్చి రైతు విలవిలాడుతుంటే.. కంది రైతు కంట కన్నీరు పెడుతున్నారు. కూరగాయల ధరలకు మార్కెట్ లో రెక్కలొస్తున్నా.. రైతుకు పెట్టుబడి మందం మాత్రం అందక పండిన పంటకు నిప్పు పెట్టుకొనే దీనస్థితి. ధర లేక దిగాలు పడుతున్న రైతాంగానికి 10 ఏళ్లుగా ప్రభుత్వాలు మాయ మాటలు చెప్తూనే ఉన్నాయి.



చంద్రబాబు మొదటి అయిదేళ్ళు ఏడాదికి రూ.5 వేల కోట్లతో ధర స్థిరీకరణ నిధి అని మాట తప్పితే.. జగన్ ఏడాదికి రూ.3 వేల కోట్లతో నిధి అని మోసం చేశారు. ఇద్దరు కలిసి రాష్ట్ర రైతులను నిండా ముంచారు. ధరల స్థిరీకరణ పేరుతో రాజకీయాలు చేశారు తప్పిస్తే రూపాయి ఇచ్చింది లేదు. రాష్ట్రంలో రైతులు పండించిన వరి ధాన్యానికి బస్తాకు రూ.1400 మించి ధర అందలేదు. పత్తి ధర రూ.12 వేల నుంచి రూ.6 వేలకు పడిపోయింది. మిర్చి అయితే రూ.23 వేలు అందాల్సిన చోట రూ.11 వేల కంటే ఎక్కువ ధర దక్కలేదు. కంది రూ.10 వేల నుంచి రూ.7 వేలకు మార్కెట్ ధర తగ్గింది.

రాష్ట్రంలో 55 లక్షల మంది రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ధరల స్థిరీకరణ నిధిని తక్షణం ఏర్పాటు చేయండి. ఏడాదికి రూ.5 వేల కోట్లు ధరల స్థిరీకరణ కోసం కేటాయించండి. గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి. అన్నదాత సుఖీభవ కింద ఇస్తామని చెప్పిన రూ.20 వేల సహాయాన్ని వెంటనే .. రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## స్వచ్ఛాంధ్రతో సంపూర్ణ ఆరోగ్యం

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు: దర్శి కురిచేడు రోడ్డు లోని ఎన్టీఆర్ పార్క్ లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మి అందరిచేత ప్రతిజ్ఞ చేయించి, ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 'మన ఊరు – మనం బాగు చేసుకుందాం' అనే పిలుపుతో ఊరు కదిలొచ్చింది. ఇది శుభ పరిణామం. పిల్లలకు సరదాను, పెద్దలకు ఆహ్లాద వాతావరణాన్ని ఇచ్చి, అందరికీ మానసిక ఆరోగ్యాన్ని అందించే పార్కును సమిష్టి సంకల్ప బలంతో తెరిపించుకున్నాం. ఈ కార్యక్రమం కేవలం కూటమి ప్రభుత్వంలోనే జరిగిందన్న విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఇదే స్ఫూర్తితో ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్రగా చేయి చేయి కలుపుదాం... మన ఊరు మనం బాగు చేసుకుందాం అనే కార్యక్రమాన్ని చేపడుదాం అని లక్ష్మి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ, విద్యా శాఖ మంత్రి లోకేష్, తదితరులు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని



తెలిపారు. ఏ కార్యానికైనా ముందు మనం సంకల్పిస్తే సర్కారు నుంచి తప్పక సహకారం లభిస్తుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు డాక్టర్ కడియాల



లలిత్ సాగర్, మాజీ శాసన సభ్యుడు నారపుశెట్టి పాపారావు, డీఎస్పీ బి. లక్ష్మీ నారాయణ, రామారావు, ఎస్ఐ మురళి, ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, ఎంపీడీవో కృష్ణమూర్తి, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, ఈవోఆర్డీ ఆవుల సుధాకర్, ఎంఈవో 1 కె. రఘురామయ్య, ఎంఈవో రమాదేవి, దొనకొండ, ముడ్లమూరు, కురిచేడు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వర రావు, కూరపాటి శ్రీను, పిడతల నేమిలయ్య, బిజెపి నాయకులు తిండి నారాయణ రెడ్డి, మండపాకుల శ్రీనివాస రావు దర్శి టౌన్ టిడిపి అధ్యక్షుడు వాసు, పిల్లలు, పెద్దలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలొస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా

- జీబియస్ అంటు వ్యాధి కాదు
- లక్షలో ఒకశాతం మందికి మాత్రమే జిబియస్ ఉంది
- జీబియస్ పై నిరంతరం సమీక్షిస్తున్నా
- అన్ని జిజిహెచ్ లలో అందుబాటులో ఇమ్యునోగ్లోబిన్ ఇంజక్షన్లు
- మనుషులకు బర్డ్ ఫ్లూ సంక్రమించదు
- ప్రభుత్వాసుపత్రుల్లో సూపర్ స్పెషలిస్టులు, స్పెషలిస్టుల కొరత
- హెల్త్ టూరిజంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

అనంతపురం: ఆరోగ్య రంగంమీద కూడా కేంద్రం దృష్టి సారించింది.. గతేడాదితో పోలిస్తే ... వైద్య శాఖ మీదా..ఆయుష్ మీదా 12 శాతం మేర బడ్జెట్ పెంచి లక్ష కోట్లకు తీసుకెళ్లింది. ప్రధానంగా అసాంక్రమిక(నాన్ కమ్యునకబుల్ డిసీజెస్)లో ఏటా క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో...36 రకాల క్యాన్సర్ సంబంధిత చికిత్సకు సంబంధించిన మందులకు బేసిక్ కస్టమ్ డ్యూటీని తగ్గించింది. నేషనల్ హెల్త్ మిషన్‌ను ఐదేళ్లపాటు పొడిగించడంతో పాటు నిధుల్ని కేంద్రం పెంచింది. జీబియస్ అంటు వ్యాధి కాదు... ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. జీబియస్ బాధితుల్లో ఏఒక్కరికీ ఇమ్యునోగ్లోబిన్ ఇంజక్షన్ అందుబాటులో లేదనేది రాకూడదు.లక్షలో ఒకశాతం మందికి మాత్రమే జిబియస్ ఉంది. మరణాలు సంభవిస్తున్నాయి కాబట్టే అప్రమత్తంగా ఉన్నాం.

జీబియస్ పై నిరంతరం సమీక్షిస్తున్నాను. గుంటూరు జిజిహెచ్ లో ఒక్కసారిగా 5 కేసులు రాగానే స్పెషల్ సియస్ కృష్ణబాబు, డిఎంఇ, గుంటూరు జిజిహెచ్ సూపరింటెండెంట్ తో ఫోన్లో సమీక్షించాను.గుంటూరు జిజిహెచ్‌కు స్పెషల్ సియస్ ను పంపించాను. జిబియస్ అంటు వ్యాధి కాదు...ఒకరి నుండి ఒకరికి సంక్రమించదు. గతంలో 15 శాతం జిబియస్ బాధి



తులకు మాత్రమే ఇమ్యునోగ్లోబిన్ ఇంజక్షన్లు ఇచ్చేవారు. ఇప్పుడదా సంఖ్య పెరిగింది కాబట్టి కారణాల్ని విశ్లేషిస్తున్నాం. అన్ని జిజిహెచ్ లలో ఇమ్యునోగ్లోబిన్ ఇంజక్షన్లు అందుబాటులో ఉంచేలా ఆదేశిచ్చాను. జిబియస్ బాధితుల్ని న్యూరో ఫిజీషియన్ చూస్తారు. ఇమ్యునోగ్లోబిన్ ఇంజక్షన్ల నిల్వలు సరిపడా ఉండేలా ఇండెంట్ పెట్టాలని నిన్ననే చెప్పాను. మనుషులకు బర్డ్ ఫ్లూ సంక్రమించదు... అటువంటిదేమీ లేదు.అది ఫేక్ న్యూస్. బర్డ్ ఫ్లూపై మంత్రి అచ్చన్నాయుడు స్పష్టత ఇచ్చారు.

ప్రభుత్వాసుపత్రుల్లో సూపర్ స్పెషలిస్టులు, స్పెషలిస్టుల కొరత ఉంది. భర్తీ కోసం వరుసగా నోటిఫికేషన్లు ఇస్తూ నియామకాలు చేపడుతున్నాం. ఎఫ్ఎన్ఓలు, ఎంఎన్ ఓలు, స్వీపర్లు మొదలుకొని పేరామెడిక్స్ , నర్సింగ్ స్టాఫ్, మెడికల్ ఆఫీసర్ల నియామకానికి చర్యలు తీసుకుంటున్నాం.ఇన్ సర్వీస్ కోటా కింద మరో 300 మంది డాక్టర్లు వస్తున్నారు. వైద్య, ఆరోగ్య శాఖలో అవినీతిని ఉపేక్షించేది లేదు. ఇందులోఎటువంటి మొహమాటం లేదు. అవినీతి జరుగుతున్నట్టు ఆధారాలుంటే ఇవ్వండి...విచారణ జరిపిస్తాం. ఏరోజైనా అవినీతి ఆరోపణలొస్తే నేను రాజకీయాల నుండి తప్పుకుంటాను.

దేశవ్యాప్తంగా క్యాన్సర్ రోగులు పెరుగుతున్నందున 36 రకాల క్యాన్సర్ లకు కేంద్రం బడ్జెట్లో నిధుల కేటాయించింది. జనాభాకు సరిపడా డాక్టర్లు లేరనే దానిపై కేంద్ర ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంది. మన దేశంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా జనాభాకు సంబంధించి డాక్టర్ల సంఖ్య తక్కువగా ఉన్నందున రాబోయే ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. గత పదేళ్లలో 55 వేల మెడికల్ సీట్లు, 45 వేల పీజీ సీట్లు పెంచాం. ఈ ఆర్థిక సంవత్సరంలోనే 10 వేల మెడికల్ సీట్లను దేశవ్యాప్తంగా పెంచాలన్న కేంద్రం నిర్ణయం తీసుకుంది...తద్వారా మన రాష్ట్రానికి కూడా లబ్ధి చేకూరుతుంది. కొత్త మెడికల్ కాలేజీలు ఎలాగూ రాబోతున్నాయి కాబట్టి...వాటిలో మెడికల్ సీట్లు పెరిగే అవకాశం కూడా ఉంది.

జీజీహెచ్‌లలో 30 నిమిషాల్లో ఓపీ చూడాలని ఆదేశించాం. ఓపీ చూసిన డాక్టరే మధ్యాహ్నం రక్త పరీక్షలు చూసేలా చర్యలు తీసుకున్నాం. హెల్త్ టూరిజంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోంది. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం 50 టూరిస్టు కేంద్రాల్ని ఏర్పాటు చేస్తుంది.

టూరిజం, హెల్త్ ను ఇంటిగ్రేట్ చేసి ఒక టూరిజం హబ్ లాగా హీల్ ఇండియా పేరుతో తీసుకొస్తుంది. లిగల్ఫ్, యూరోపియన్, ఆఫ్రికన్ దేశాలకు వెళ్తే ఖర్చుతో కూడుకున్నది కాబట్టి...భారతదేశంలోనే కాస్త చౌకగా వైద్య చికిత్స లభించేలా హీల్ ఇండియా పేరుతో హెల్త్ టూరిజంను తీసుకొచ్చే దిశగా కేంద్రం చర్యలు తీసుకుంది.







## అరుల్మిగు సోలైమలై మురుగన్ సేవలో పవన్

- ఏపీ ఉప ముఖ్యమంత్రికి పూర్ణకుంభ స్వాగతం
- క్షేత్ర విశిష్టతను వివరించిన అర్చకులు
- తిరుత్తణి క్షేత్ర దర్శనంతో పూర్తికానున్న షష్ట షణ్ముఖ యాత్ర

తమిళనాడు: షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్రలో భాగంగా తమిళనాడు రాష్ట్రం మధురై జిల్లాలో అళగర్ కొండల్లో కొలువైన పలముదిర్చోలై అరుల్మిగు సోలైమలై మురుగన్ ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ శనివారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకుడు పవన్‌కి పూలమాలలు, శాలువాతో సత్కరించి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయానికి అనుగుణంగా మురుగన్‌కు పవన్ విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం క్షేత్ర విశిష్టతను ఆలయ అర్చకుడు వివరించి, స్వామివారి



తీర్థప్రసాదాలు అందించారు. ఆలయంలో జరుగుతున్న స్కంద షష్టి కవచం, తిరుప్పుకల్ పారాయణంలో ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పవన్ వెంట ఆయన తనయుడు అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యుడు ఆనంద్ సాయి ఉన్నారు.

### తిరుత్తణి దర్శనంతో యాత్ర పూర్తి

మురుగన్ దర్శనం అనంతరం పవన్ ఆలయ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. షష్ట షణ్ముఖ యాత్రలో భాగంగా ఇప్పటివరకు అయిదు సుబ్రహ్మణ్య స్వామి వారి దేవాలయాల దర్శనం పూర్తయిందని, సాయంత్రం తిరుత్తణిలోని సుబ్రహ్మణ్య స్వామి వారి క్షేత్ర సందర్శనతో షణ్ముఖ యాత్ర పూర్తవుతుందని చెప్పారు.

### పారిశుద్ధ్య కార్మికులతో కాసేపు...

మురుగన్ దర్శనం అనంతరం బయలుదేరిన పవన్‌ఆ లయ పారిశుద్ధ్య కార్మికులను చూసి తన కాన్వాయ్‌ను ఆపి వారితో కాసేపు ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితో సెల్ఫీలు దిగి ఆర్థిక సాయం అందించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 16, ఫిబ్రవరి 2025 ‖





బీఆర్ఎస్ కార్యకర్త లక్కినేని సురేందర్‌ను ఖమ్మం జైలులో పరామర్శించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



బంజారాహిల్స్ లోని బంజారా భవన్‌లో సేవాలాల్ జయంతి వేడుకలకు హాజరైన డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మంత్రి సీతక్క

# ప్రజల భాగస్వామ్యంతోనే ‘స్వచ్ఛాంధ్ర’ సాధ్యం!

మొదటి పేజీ తరువాయి..
ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే ఊరుకోమని, నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ప్రజాహితం, భావితరాల భవిష్యత్తు కోసమే వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాం. ప్రతి ఇల్లు కూడా పరిశుభ్రంగా తయారై రాష్ట్రాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలి. మొక్కల పెంపకం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో మెరుగైన ఆరోగ్యం జీవనం పెంపొందించుకోవాలి.
కలుషితమైన గాలి, పంట ఉత్పత్తుల్లో రసాయన ఎరువులు, పురుగు మందులు అధికంగా వినియోగించడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి, ప్రజల జీవన శైలిలో మార్పులు రావాలి. పంటల్లో రసాయనాల వినియోగంతో క్యాన్సర్ బాధితులు రోజు రోజుకు పెరుగుతున్నారు. ప్రజల ఆలోచనల్లో మార్పు వచ్చి స్వచ్ఛత వైపు పయనించాలి.

స్వచ్ఛమైన ఆలోచనలతోనే మంచి ఆరోగ్యం, మెరుగైన సంపాదన సాధ్యం. గత ప్రభుత్వం చెత్త పై పన్ను వేస్తే ఎన్డీఏ ప్రభుత్వం చెత్త నుండి సంపదను సృష్టించే కార్యక్రమాలకు నాంది పలికింది. ప్రతి నెల మూడో శనివారం ఎవరికి ఎన్ని పనులు ఉన్నా కూడా కొంత సమయం పరిశుభ్రతకు కేటాయించాలి. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసే విధంగా మిషనరీ ఏర్పాటు చేస్తున్నాం. కందుకూరులో ప్రతిరోజు 25 టన్నుల చెత్త రీసైక్లింగ్ కెపాసిటీతో మెటీరియల్ రీసైక్లింగ్ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించబోతున్నాం.

కందుకూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం. కందుకూరు మున్సిపాలిటీకి రూ.50 కోట్లు మంజూరు చేస్తున్నాం. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కందుకూరు సమీపంలోని నాలుగు గ్రామాల గర్భ కంద్రిక భూముల సమస్యకు పరిష్కారం చూపుతాం. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపేందుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని తీసుకుంటాం. వెలుగొండను పూర్తి చేసి కందుకూరుకు నీళ్లు అందిస్తాం.. నదుల అనుసంధానాన్ని ముందుకు తీసుకెళ్తాం. పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. అక్టోబర్ 2 నాటికి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ దిశగా మంత్రి నారాయణ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో నూరు శాతం చెత్తను తొలగించేందుకు చర్యలు చేపట్టాం.

## 8 నెలల్లోనే అభివృద్ధి పరుగులు పెట్టించాం

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో దగా జరిగింది. రూ. 10 లక్షల కోట్లు అప్పుచేసి పోయారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతినకుండా ఆ అప్పులు చెల్లిస్తున్నాం. ప్రజల మనోభావాలను తెలుసుకుని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాం. ఎన్టీఆర్ హయాంలో మండల వ్యవస్థలు తీసుకువస్తే.. ప్రస్తుతం ప్రజల వద్దకే పాలన మేం తీసుకొచ్చాం. పెన్షన్లతో పేదలకు భద్రత వచ్చింది. వారి జీవన ప్రమాణాలు పెరిగాయి. ప్రతి నెలా 64 లక్షలమందికి పెన్షన్ అందిస్తున్నాం. ఇందుకోసం ఏడాదికి రూ. 32, 520 కోట్లు వ్యయం చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రమూ ఇంత ఖర్చు చేయడం లేదు.

వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు 161 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లు పునరుద్ధరించాం. దీపం పథకం పెట్టి దేశంలోనే మొదటిసారి గ్యాస్ అందించాం. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. త్వరలో ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇస్తాం . కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి రైతు భరోసా కింద రూ. 20 వేలు అందిస్తాం. రూ. 1600 కోట్లతో రోడ్లపై గుంతలను పూడుస్తున్నాం. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల నివారణకు డేగకన్నుతో పనిచేస్తున్నాం. ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికొస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదు.

## యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు రాబోతున్నాయి. తద్వారా యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్ల ద్వారా యువతలో వృత్తి నైపుణ్యాలు మెరుగుపరుస్తాం. పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. నెల్లూరులో రూ. 330 కోట్లతో 620 మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించే 10 మెగావాట్ల వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ను, రాజమండ్రిలో 340 కోట్లతో 640 మెట్రిక్ టన్నుల చెత్త తొలగించే 12 మెగావాట్ల వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ను ఏర్పాటు చేయబోతున్నాం.
రూ. 60 కోట్లతో ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నాం. 300 గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ గా త్వరలో డిక్లేర్ చేస్తాం. రాష్ట్రంలో 29 శాతం ఉన్న గ్రీన్ కవర్ ను 50 శాతానికి పెంచేందుకు కృషి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

## ప్రజల చేత స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ

ప్రజలందరి చేత ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. దూబగుంటలో రూ. 45 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన వ్యర్థాలను శుభ్రపరిచే మెటీరియల్ రీసైక్లింగ్ ఫెసిలిటీ యంత్రాన్ని (ఎంఆర్ఎఫ్‌సి) ప్రారంభించారు. దూబగుంట గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను, స్వచ్ఛాంధ్ర లక్ష్యం దిశగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం సాఫ్ట్ వేర్ ఉద్యోగులతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా కందుకూరులో స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కోరారు.


















# గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం

మొదటి పేజీ తరువాయి..
మనం ఘనంగా జరుపుకుంటున్నాం. 288 ఏళ్ల క్రితం పుట్టిన భారతీయ సామాజిక మత సంస్కర్త, బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ తన బోధనలతో ఈ ప్రపంచానికి దశ దిశా నిర్దేశించారు. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తుచేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై పుట్టారు. 1739, ఫిబ్రవరి



15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జీ నాయక్ తాండాలో భీమా నాయక్ , ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ. 50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానిని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్.

300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. సాక్షాత్తు అమ్మవారిని పూజించాలని ఫలితం ఆశించవద్దని బంజారాలకు చెప్పారు. హింస మహా పాపమని అహింసా మార్గానికి కట్టుబడి ఉండాలని సేవాలాల్ సిద్ధాంతాలు చెబుతున్నాయి. మహాత్ముని కంటే ముందే సేవాలాల్ అహింసా మార్గాన్ని బోధించారు. వాటిని గాంధీజీ సహా ఎందరో మహానుభావులు ఆచరించి దేశానికి విముక్తి కలిగించారు.

బ్రిటీష్ వారు, అన్యమత పాలకులు బంజారాలను మతమార్పిడిపై ఒత్తిడి తెచ్చినా సేవాలాల్ తలవంచలేదు. ప్రజల కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీటిలో పేరీ ఫర్ ఒకటి. మత మార్పిడులు అరికట్టడం, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం సేవాలాల్ సిద్ధాంతాలు. సేవాలాల్ ఒక్క ఏపీకే కాకుండా దేశమంతా తిరిగి విద్య, వైద్యంపై ప్రజలను చైతన్యపరిచారు. పేదలకు సేవ చేయడం,సామాన్యుడిగా జీవించడం నేర్పించారు.

## గిరిజన చట్టాలను కాపాడతాం

సేవాలాల్ వంటి మహనీయుల స్ఫూర్తితో అందరి మనోభావాలు కాపాడుతూనే సమాజహితం కోసం పనిచేస్తున్నాము. ఎన్టీఆర్ పేదలకు ముఖ్యంగా గిరిజనులకు సేవ చేసి చూపించారు. ఆయన స్ఫూర్తితో కొండప్రాంతాల్లో ఉండే గిరిజనులతో పాటు, మైదానంలో ఉండే యానాదులు, బంజారాలు, చెంచులకు సంక్షేమం అందిస్తున్నాము. గిరిజన చట్టాలను కాపాడతాం. గిరిజన, మైదాన ప్రాంతాల్లో జీరో ప్రావర్టీ ప్రణాళిక పెట్టుకున్నాం. పేదలు ఎక్కువ ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా సేవలు అందిస్తాము. ఉగాది నుంచి పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడతాం.

ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్టనర్ షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలనకు అడుగులు వేస్తాం. సంపద సృష్టించి పేదలకు అందిస్తాము. ప్రజలే మనకు ఆస్తి. దృఢ సంకల్పం, దూరదృష్టితో పనిచేసిన దైవ సమానుడైన సేవాలాల్ ఆశయాలను నెరవేర్చుతాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ మా నినాదం. ఈ మూడు సిద్ధాంతాల ఆధారంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 రూపొందించాము. దాని కోసం 24 గంటలూ పనిచేస్తాం.

సమాజంలో ప్రతి పేదవారికి అండగా పనిచేస్తాం. శ్రీ సేవాలాల్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలుచేసి గిరిజనులను అన్నివిధాలా పైకి తీసుకొస్తాం. సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న గిరిజన తండాల్లో అగ్రవర్ణాల వారే పెత్తనం చేసేవారు. దీంతో ఆ తాండాలను పంచాయతీలుగా మార్చాం. ఆర్థికంగా అండగా నిలిచాం. గిరిజనులను ఎమ్మెల్యేలు, మంత్రులను చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో వరంగల్ కు చెందిన చందూలాల్ ను మొదటిసారిగా మంత్రిని చేశాం. బంజారాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, అందుకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి మోములో చిరునవ్వు!

- ప్రజాసేవే పరమావధిగా సేవా కార్యక్రమాలు
- విస్తృతమైన సేవలతో మనసులను గెలిచిన ట్రస్ట్
- అనాథలు, ఆపన్నులకు ఉచిత వసతితో కూడిన విద్య
- త్వరలోనే బ్లడ్ రీసెర్చ్ సెంటర్
- యుఫోరియా మ్యూజికల్ నైట్‌లో మంత్రి నారా లోకేష్

**విజయవాడ, మహానాడు:** ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వు... ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే భరోసా... ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే నమ్మకం. విశ్వ విఖ్యాత నటసార్వభౌమ దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు ఆలోచన, భువనేశ్వరి ఆచరణే ఎన్టీఆర్ ట్రస్ట్ అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ 28వ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా బాధితుల కోసం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన యుఫోరియా మ్యూజికల్ నైట్ లో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... తలసేమియా బాధితులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చిన అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. మీరు ఇచ్చిన ప్రతి రూపాయి ఒక ప్రాణాన్ని కాపాడుతుంది.

1997లో ఒక్క అడుగుతో ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రయాణం ప్రారంభమైంది. 28 ఏళ్ల ప్రస్థానంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించింది ఎన్టీఆర్



ట్రస్ట్. విద్య, వైద్యం, స్వయం ఉపాధి, సురక్షిత మంచినీరు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తెలుగు ప్రజల మనస్సు గెలుచుకుంది ఎన్టీఆర్ ట్రస్ట్. ప్రకృతి వైపరీత్యాలు వస్తే ప్రజల్ని అందరి కంటే ముందు పలకరించేది, సాయం అందించేది ఎన్టీఆర్ ట్రస్ట్. స్త్రీ శక్తి తో మహిళలు సొంత కాళ్ళ పై నిలబడే శక్తిని ఇచ్చింది ఎన్టీఆర్ ట్రస్ట్.

## ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలకు అండగా...

ఫ్యాక్షన్ హింసకు గురైన అనేక కుటుంబాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆశాజ్యోతిగా నిలిచింది. వారికి విద్య, ఆర్థిక మద్దతును అందిస్తోంది. నా పాదయాత్రలో, ట్రస్ట్ చాలా మంది చిన్న పిల్లల జీవితాలను ట్రస్ట్ ఎలా మార్చేసిందో నేను ప్రత్యక్షంగా చూశాను. అనంతపురానికి చెందిన శ్రావణి అనే యువతి




నన్ను కలిసింది. వీరి తండ్రి తగరకుంట ప్రభాకర్ ఫ్యాక్షన్ హింసలో మృతి చెందారు.
శ్రావణి, ఆమె ఐదుగురు తోబుట్టువులు ఎన్టీఆర్ మోడల్ స్కూల్ నుండి విద్యను అభ్యసించారు. వారిలో నలుగురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అయ్యారు. చిన్నవారైన శ్రావణి ఇప్పుడు బెంగుళూరులో పనిచేస్తోంది, ఇది ట్రస్ట్ సానుకూల ప్రభావానికి నిదర్శనం. మౌనిక అనే యువతి నన్ను అనంతపురంలో కలిసింది. ఫ్యాక్షన్ హింసలో ఆమె తండ్రి శ్రీనివాస్ గౌడ్ చనిపోయారు. మౌనిక, ఆమె సోదరి, నాగమణి, ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌లో చదువుకున్నారు. నాగమణి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా మారింది. మౌనిక వ్యవసాయ శాస్త్రంలో ఎంఎస్సీ పూర్తి చేసింది.



అధికారంతో సంబంధం లేకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయం.

## వరద బాధితులకు ఆపన్నహస్తం

2013 ఉత్తరాఖండ్ వరదల్లో 510 మంది తెలుగు ప్రజలు అక్కడ చిక్కుకుపోయారు. ఆ సమయంలో విదేశీ పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చిన చంద్రబాబునాయుడు జెట్ లాగ్ లో ఉన్నప్పటికీ వేగంగా స్పందించారు. ఉత్తరాఖండ్‌లో చిక్కుకుపోయిన తెలుగు ప్రజలను రక్షించి స్వదేశానికి తీసుకురావడానికి ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేశారు. వరద బాధితులను విమానాశ్రయం నుండి వారి వారి గ్రామాలకు చేర్చడానికి ప్రత్యేక బస్సులను కూడా ఏర్పాటు చేశారు.

ప్రకృతి వైపరీత్యాల సమయంలో స్పందించడంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చురుకైన పాత్ర పోషిస్తోంది. ఉత్తరాఖండ్ వరదలు, హుద్ హుద్ తుపాను, తిత్లీ, గత ఏడాది విజయవాడ వరదలు, కర్నూలు వరదలు, గోదావరి వరదల సమయంలో బాధితులకు అండగా నిలచింది. అన్నమయ్య డ్యామ్ కొట్టుకపోయిన సమయంలో 48 బాధిత కుటుంబాలకు 48 కుటుంబాలకు లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఆపన్నులకు అండగా నిలుస్తూ సహాయక చర్యల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుంది. అవసరమైన వారికి సకాలంలో సమర్థవంతమైన సేవలను అందిస్తోంది.

## ఆరోగ్యసేవల్లో మేటి ఎన్టీఆర్ ట్రస్ట్

ప్రపంచాన్ని వణికించిన కోవిడ్-19 మహమ్మారి బాధితులను ఆదుకోవడాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ సవాలుగా స్వీకరించింది. క్లిష్టమైన సమయంలో అవసరమైన వారికి అండగా నిలచింది. మాస్కులు, మందులు, ఆక్సిజన్‌ను పంపిణీ చేశాం. కోవిడ్ బాధితుల ప్రాణాలను రక్షించడానికి ట్రస్ట్ కార్యకర్తలు అహరాహం శ్రమించారు. మా ప్రయత్నాలు అక్కడితో ఆగలేదు. కోవిడ్-19 కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి అంత్యక్రియల కోసం కూడా మేం సాయం అందించాం. దానాలన్నింటిలో కీలకమైన రక్తదానంలో ఎన్టీఆర్ ట్రస్ట్ కీలకపాత్ర వహిస్తోంది. ఇప్పటివరకు 8.70 లక్షల మంది రోగులకు రక్తాన్ని అందించడం ద్వారా ట్రస్ట్ లక్షలాది బాధితల ప్రాణాలను కాపాడింది. తలసేమియా,



జన్యుపరమైన రుగ్మతతో బాధపడుతున్న 200 మంది పిల్లలు ట్రస్ట్ నుండి రక్తాన్ని పొందుతున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ మందులను కూడా అందిస్తోంది.

ఇప్పటివరకు 13వేల ఆరోగ్య శిబిరాలు, రూ.23 కోట్ల విలువైన మందులను పంపిణీ చేసింది. ట్రస్ట్ ఆధ్వర్యాన సంజీవని ఆరోగ్య క్లినిక్‌లు, నాలుగు మొబైల్ బస్సులను నడుపుతున్నాం. అవసరమైన వారికి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్నాం. 2,020 మంది అనాథలు పూర్తిగా ఉచిత వసతి, విద్యను ఎన్టీఆర్ ట్రస్ట్ అందిస్తోంది. స్త్రీ శక్తి కార్యక్రమం కింద టైలరింగ్ శిక్షణ ద్వారా 7,531 మంది మహిళలు ప్రయోజనం పొందారు. త్వరలోనే మరిన్ని బ్లడ్ బ్యాంకులు, బ్లడ్ రీసెర్చ్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తాం. నిరంతరం ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ భువనేశ్వరిగారు, ట్రస్ట్ టీమ్, సంగీత దర్శకుడు తమన్, హాజరైన వారందరికీ మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు.

09

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 16, ఫిబ్రవరి 2025 ||



## కిరణ్ అబ్బవరం "దిల్ రూబా"

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా" మార్చి 14న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ కు రావాల్సిన "దిల్ రూబా" సినిమా బెటర్ ఔట్ పుట్ కోసం పోస్ట్ పోన్ అయ్యింది. మార్చి 14న ఈ సినిమాను గ్రాండ్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఈ రోజు ప్రకటించారు. ప్రమోషనల్ కంటెంట్ తో "దిల్ రూబా" మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. "క" మూవీ బ్లాక్ బస్టర్ తర్వాత కిరణ్ అబ్బవరం మంచి ఫామ్ లోకి వచ్చారు. ఈ నేపథ్యంలో "దిల్ రూబా" సినిమాపై అన్ని వర్గాల ప్రేక్షకుల్లో హై ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.



## మ్యాసీవ్ సెట్‌లో మెగాస్టార్ ఇంట్రో సాంగ్

మెగాస్టార్ చిరంజీవి హైలీ యాంటిసిపేటెడ్ సోషియో-ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' సినిమా టీజర్ విడుదలైన తర్వాత హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి, ఈ సినిమా కోసం రూపొందించిన మెస్మరైజింగ్ వరల్డ్ కోసం ఓ అవగాహన కల్పించింది. ప్రతిష్టాత్మక యువి క్రియేషన్స్ బ్యానర్ పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ సినిమా గ్రేట్ విజువల్ వండర్‌గా రూపొందుతోంది. సినిమా ప్రొడక్షన్ పూర్తి కావస్తోంది, తాజా షెడ్యూల్‌లో చిరంజీవి ఇంట్రడక్షన్ సాంగ్ హైదరాబాద్ లోని శంకర్ పల్లిలో ఒక అద్భుతమైన సెట్ లో చిత్రీకరిస్తున్నారు. ఈ పాట కోసం ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్ ఓ మ్యాసీవ్ సెట్ ని రూపొందించారు. ఎంఎం కీరవాణి ఈ పాట కోసం పవర్ ఫుల్ మాస్ అంథమ్ కంపోజ్ చేయగా, రామజోగయ్య శాస్త్రి సాహిత్యం రాశారు. ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ శోభి మాస్టర్ డ్యాన్స్ మూమెంట్స్ ని పర్యవేక్షిస్తున్నారు. సాంగ్ షూట్ నుంచి విడుదలైన ఇమేజ్ చిరంజీవిని కూల్ అండ్ స్టైలిష్ గా, షేడ్స్‌తో కారు దిగి షార్ప్ లుక్స్ తో ప్రజెంట్ చేస్తోంది. బ్లాక్‌బస్టర్ బింబిసారతో అద్భుతమైన అరంగేట్రం చేసిన దర్శకుడు వశిష్ట 'విశ్వంభర' కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. ఇది తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా భావిస్తున్నారు.

## అనిరుధ్ సంగీతం అందిస్తున్న 'మ్యాజిక్'

ఒక వైపు భారీ సినిమాలను రూపొందిస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్యభరిత చిత్రాలను అందిస్తూ ఘన విజయాలను సొంతం చేసుకుంటోంది ప్రముఖ నిర్మాత సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. ప్రస్తుతం 'జెర్సీ' వంటి క్లాసిక్ చిత్రాన్ని అందించిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో 'మ్యాజిక్' అనే సినిమాను సితార సంస్థ రూపొందిస్తోంది. ఈ మ్యూజికల్ డ్రామాలో పలువురు యువ నటీనటులు నటిస్తున్నారు. 'మ్యాజిక్' చిత్రానికి సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ స్వరకర్తగా వ్యవహరిస్తున్నారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం నుంచి 'డోంట్ నో వై' అనే మొదటి గీతాన్ని విడుదల చేశారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా అనిరుధ్ పాట విడుదలై ఆకట్టుకోవడం కొన్ని సంవత్సరాలుగా సాంప్రదాయంగా మారిపోయింది. ఇప్పుడు ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, 'డోంట్ నో వై' పాటతో మరోసారి కట్టిపడేశారు అనిరుధ్. 'మ్యాజిక్' అనే చిత్ర టైటిల్ కి తగ్గట్టుగానే తన మ్యూజిక్ తో మ్యాజిక్ చేశారు అనిరుధ్. ఆ సంగీతానికి తగ్గట్టుగానే, ఆకట్టుకునే విజువల్స్ తో 'డోంట్ నో వై' మ్యూజిక్ వీడియోను ప్రేమ, భావోద్వేగాల మేళవింపుతో అద్భుతంగా మలిచారు.





'బ్రహ్మా ఆనందం' సక్సెస్ మీట్‌లో బ్రహ్మానందం

మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మా ఆనందం' అనే చిత్రం ఫిబ్రవరి 14న వచ్చింది. పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ కీలక పాత్రల్లో కనిపించారు. శ్రీమతి సావిత్రి,శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో ఈ చిత్రాన్ని రాహుల్ యాదవ్ నక్కా నిర్మించగా.. నూతన దర్శకుడు ఆర్.వి.ఎస్. నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో శనివారం నాడు చిత్రయూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డ్ గ్రహీత డా.బ్రహ్మానందం మాట్లాడుతూ..'బ్రహ్మా ఆనందం సినిమాను చూసిన వారంతా మా అబ్బాయి గురించే మాట్లాడుతున్నారు. మీ కన్నా.. మీ అబ్బాయి బాగా చేశాడని మెచ్చుకుంటూ ఉంటే తండ్రిగా నాకు చాలా సంతోషంగా అనిపించింది. కొత్త పాత్రలను చేయాలనే ఎప్పుడూ కోరుకుంటాను. నన్ను అభిమానించే ఆడియెన్స్‌కు ఏదైనా కొత్తగా అనిపించాలనే ఉద్దేశంలోనే సినిమాను చేస్తుంటాను. చాలా కాలం తరువాత ఓ మంచి సినిమాను, మంచి పాత్రను చేశాననే సంతృప్తి కలిగింది. ఆడియెన్స్‌ని థియేటర్లకు రప్పించే గొప్ప అంశాలేమీ ఇందులో లేవు. నేను, వెన్నెల కిషోర్, స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్, నా కొడుకు రాజా గౌతమ్‌లు మాత్రమే ఉన్నారు. 'మీరు చాలా రోజుల తరువాత కనిపిస్తున్నారు కదా? అందుకే థియేటర్లకు జనాలు వస్తున్నారు' అని చాలా మంది చెబుతుంటే ఆనందంగా ఉంది. ఎప్పుడూ ఒకే రకమైన పాత్రలు కాకుండా రంగమార్తాండ లాంటి కారెక్టర్లు చేయాలని అనుకుంటున్నాను. డైరెక్టర్లే నన్ను కొత్తగా చూపించే ప్రయత్నం చేయాలి. నా మీద ప్రేమతో యంగ్ దర్శకులు వచ్చి.. ఒక్క రోజు పాత్ర ఉంది.. చేయండి సర్ అని అడుగుతుంటారు. అలా చేయడం వల్ల నాకు వచ్చిన నష్టం ఏమీ లేదు కదా?.. నేను ఆ పాత్ర చేస్తే వాళ్లకి ఉపయోగపడుతుంది కదా? అని నేను చిన్న పాత్రల్ని అయినా చేస్తున్నాను. నా కోసం ఇంత మంది థియేటర్‌కు వచ్చి సినిమా చూస్తున్నారు అని తెలిసి ఎంతో ఆనందమేస్తోంది' అని అన్నారు.



## 'యుద్ధం రేపటి వెలుగు కోసం.. 'త్రికాల'

రిత్విక్ వేట్మా సమర్పణలో రాధిక, శ్రీనివాస్ నిర్మాతలుగా శ్రీ సాయిదీప్ చాట్లా, వెంకట్ రమేష్ దాడి సహ నిర్మాతలుగా త్రికాల సినిమాను మణి తెల్లగూటి తెరకెక్కిస్తున్నారు. శ్రద్ధా దాస్, మాస్టర్ మహేంద్రన్, అజయ్, సాహితి అవంచ, ఆమని, ప్రభాకర్, అంబటి అర్జున్, రౌడీ రోహిణి వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.'యుద్ధం రేపటి వెలుగు కోసం.. కానీ ఈ అంధకాసురిడి యుద్ధం వెలుగుని నాశనం చేయడానికి'.. అంటూ తనికెళ్ల భరణి డైలాగ్స్‌తో మొదలైన ట్రైలర్.. యాక్షన్ సీక్వెన్స్, గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ ఇలా అన్నీ కూడా హై స్టాండర్డ్స్‌లో ఉన్నాయి. 'ఒక సైక్రియార్టిస్ట్‌గా ఛాలెంజింగ్ కేసుని చూస్తున్నా' అంటూ శ్రద్ధా దాస్ పాత్రను ఈ ట్రైలర్‌లో పరిచయం చేశారు. మాస్టర్ మహేంద్రన్ చేసే యాక్షన్ సీక్వెన్స్, ట్రైలర్ చివర్లో అజయ్ విశ్వరూపం, డైలాగ్స్ అదిరిపోయాయి. త్రికాల ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను చిత్రయూనిట్ శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అజయ్ మాట్లాడుతూ.. 'మణి నాకు రెండు, మూడేళ్ల క్రితం త్రికాల కథ చెప్పారు.
బడ్జెట్ ఎక్కువ అయ్యేట్టుంది ఎలా చేస్తారో అనుకున్నా. ఇంత వరకు నాకు ఏం చూపించలేదు. నేరుగా ఇక్కడే ట్రైలర్‌ను చూశాను. అద్భుతంగా వచ్చింది. మణి, శ్రీనివాస్ గారు ఎప్పుడూ సినిమా గురించే ఆలోచిస్తుంటారు. అందరూ ది బెస్ట్ ఇచ్చారు. మహేంద్రన్ అందరి కంటే చాలా సీనియర్. మంచి చిత్రాన్ని తీశాం. క్వాలిటీ అద్భుతంగా ఉంది. ఈ సినిమాను అందరూ సపోర్ట్ చేయండి' అని అన్నారు.

## "ఇట్స్ ఓకే గురు" నుంచి 'నిలవదే నిలవదే..' లిరికల్ సాంగ్

చరణ్ సాయి, ఉషశ్రీ హీరో హీరోయిన్స్ గా నటిస్తున్న సినిమా "ఇట్స్ ఓకే గురు". ఈ చిత్రాన్ని వండర్ బిల్ట్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై సురేష్ అనపురపు, బస్వ గోవర్ధన్ గౌడ్ నిర్మిస్తున్నారు. దర్శకుడు మణికంఠ ఎం రూపొందిస్తున్నారు. త్వరలో ఇట్స్ ఓకే గురు సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి 'నిలవదే నిలవదే..' లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. 'నిలవదే నిలవదే..' పాటను సంగీత దర్శకుడు మోహిత్ రెహ్మానియక్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా..లక్ష్మీ ప్రియాంక ఫీల్ గుడ్ లిరిక్స్ రాశారు. సిద్ధార్థ్ మీనన్ ఆకట్టుకునేలా పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే – 'నిలవదే నిలవదే ..ఎదురుగా నా మది..తపన తెరచాటులో..తగని ఆరాటమే, రెండై ఉన్న ప్రాణాలే ఒకటయ్యాయిలా, నీతో ఉన్న కాలాలే మధురమే...' అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుంది పాట.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144